## రిపోర్టర్లు కావలెను

ఎప్పటికప్పుడు వాస్తవ కథనాలను అందిస్తూ అనతికాలంలోనే ప్రజాదరణ పొందిన 'తొలి ఆకాంక్ష' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పని చేయడానికి జిల్లాల వారిగా బ్యూరోలు, నియోజకవర్గాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, మండల వారిగా కంట్రిబ్యూటర్లు కావలెను.

సెల్ :8333818121.9908333465

మీ బయోడేటా పై నంబర్లకి వాట్సాప్ ద్వారా పంపగలరు



TGTEL/25/A1964

# తొలి ఆకాంక్ష

akankshanews.com తెలుగు సంచలన దిన పత్రిక



## రిపోర్టర్లు కావలెను

సామాన్యుడికి అండగా,ప్రశ్నించే గొంతుకగా, ప్రజా చైతన్యమే లక్ష్యంగా నూతనంగా ప్రారంభమైన 'తొలి ఆకాంక్ష' దినపత్రికలో పనిచేయడానికి కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల,ఖమ్మం, ఆసిఫాబాద్,ఆదిలాబాద్,జగిత్యాల,జయశంకర్ భూపాలపల్లి,కామారెడ్డి, ములుగు, రంగారెడ్డి,భద్రాద్రి కొత్తగూడెం,జోగులాంబ గద్వాల,మహబుబ్‌నగర్,నాగకర్నూల్, మెదక్, నల్గొండ,నిర్మల్, నారాయణపేట,సూర్యాపేట,వికారాబాద్,వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి,హన్మకొండ జిల్లాల్లో పని చేయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా

స్టాఫ్ రిపోర్టర్లు / మండల / నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను

Contact Number :
9908333465.8333818121



ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక : 67 ఎడిటర్ :పెనుగొండ సతీష్ మంగళవారం 14 అక్టోబర్ 2025 పేజీలు 8 వెల 5.00


## సంక్షేమ హాస్టళ్ళకు

# సత్వర చికిత్స



- హాస్టల్ వ్యవస్థలో అకౌంటబిలిటీ రావాలి
- విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి ఫేస్ రికగ్నేషన్
- టెక్నాలజీ ద్వారా విద్యార్థులకు అందించే భోజనంపై క్వాలిటీ చెక్
- సంక్షేమహాస్టళ్ల పనితీరుపై అధికారులతో సీఎం రేవంత్ ఉన్నతస్థాయి సమీక్ష



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్,అక్టోబర్13 : రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. పూర్తిస్థాయి డేటాతో సంక్షేమ హాస్టళ్ల వ్యవస్థలో అకౌంటబిలిటీ ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. హాస్టళ్లలో విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందిని పూర్తిగా ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ పరిధిలోకి తీసుకురావాలన్నారు. సంక్షేమ విభాగాల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. వివిధ సంక్షేమ విభాగాల ఉన్నతాధికారుల తో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ సంక్షేమ విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ విభాగాల పనితీరు, పథకాల అమలుపై ఈ సమావేశంలో చర్చించారు. విద్యార్థులకు అందించే భోజనం క్వాలిటీ చెక్‌కు టెక్నాలజీని ఉపయోగించుకోవాలని.. విద్యార్థులకు సరైన పోషకాలతో కూడిన పౌష్టిక ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హాస్టళ్లలో విద్యార్థులకు అందించే దుస్తులు, పుస్తకాలు వారికి చేరుతున్నాయో లేదో ధ్రువీకరించాలని తెలిపారు. మౌలిక వసతులకు సంబంధించి ప్రతీ హాస్టల్‌లో పరిస్థితులపై పూర్తిస్థాయి డేటాను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్డేట్ చేసేలా చర్యలు తీసుకోవాలని.. ఇందుకు అవసరమైన టెక్నాలజీని ఉపయోగించుకోవాలని సూచనలు చేశారు సీఎం. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించేందుకు ప్రత్యేక విధానం అనుసరించాలన్నారు. ఇందుకు సంబంధించి

2లో



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

# నోటిఫికేషన్ విడుదల

- 21 వరకు నామినేషన్ల స్వీకరణ
- 22న నామినేషన్ల పరిశీలన
- 24న నామినేషన్ల ఉపసంహరణ గడువు

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 13 : హైదరాబాద్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికకు సంబంధించిన నోటిఫికేషన్ షెడ్యూల్ విడుదలైంది. ఈ ఎన్నికల ప్రక్రియకు సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల కావడంతో నామినేషన్ల పర్వం మొదలయ్యింది. నామినేషన్లను స్వీకరించడానికి చివరి తేదీ అక్టోబర్ 21 మంగళవారంగా నిర్ణయించింది. . అలాగే నామినేషన్ల పరిశీలన అక్టోబర్ 22 బుధవారం నాడు జరుగుతుంది. అభ్యర్థిత్వం ఉపసంహరణకు చివరి తేదీగా అక్టోబర్ 24 శుక్రవారంగా నిర్ణయించారు. పోలింగ్ నవంబర్ 11న నిర్వహిస్తారు. అలాగే ఓట్ల లెక్కింపు నవంబర్ 14న జరిపి

2లో

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అక్రమాలు

- ఓటర్లను భయపెడుతున్న అధికార కాంగ్రెస్
- ఎన్నికల సంఘానికి కెటిఆర్ ఫిర్యాదు



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 13 :జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో కాంగ్రెస్ కుట్రలు చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు. నియోజకవర్గ ప్రజలను కాంగ్రెస్ నేతలు ప్రలోభపెడుతున్నారని, ఓటర్లను భయపెడుతున్నారని ధ్వజమెత్తారు. ఈ మేరకు కాంగ్రెస్ పై రాష్ట్ర ఎన్నికల సంఘానికి సోమవారం బీఆర్కే భవన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులో పలు అంశాలని కేటీఆర్ ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ నేతలు పెద్ద కుట్రకు తెరలేపారని ఆక్షేపించారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్

2లో

# మాజీ ఎమ్మెల్యే కొండా లక్ష్మారెడ్డి కన్నుమూత

- సిఎం రేవంత్, జర్నలిస్ట్ సంఘాల సంతాపం



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్13 : రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కొండా లక్ష్మారెడ్డి (83) కన్నుమూశారు. గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. సోమవారం ఉదయం హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచారు. 1982లో కాంగ్రెస్ తరఫున ఆయన ఎమ్మెల్యేగా గెలుపొందారు. జూబ్లీహిల్స్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ, హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగానూ లక్ష్మారెడ్డి పనిచేశారు. రంగారెడ్డి

2లో



## ఐపిఎస్ అధికారి పూరన్ కుటుంబానికి

# భట్టి పరామర్శ

- కుటుంబానికి అండగా ఉంటామని హామీ

(ఆకాంక్ష న్యూస్)

న్యూఢిల్లీ,అక్టోబర్13 : చండీఘడ్‌లో ఆత్మహత్య చేసుకున్న దళిత ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ కుటుంబ సభ్యులను తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి

2లో

# అత్యంత అవినీతి రాష్ట్రంగా తెలంగాణ



- ఏపని చేయాలన్నా పర్సెంటీజీలు వసూళ్లు
- కాంగ్రెస్ రాకతో అభివృద్ధి వెనక్కి
- ఉప ఎన్నికలో జూబ్లీహిల్స్ సురుకు తగలాలి
- పార్టీ కార్యకర్తల భేటీలో హరీష్ రావు

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 13 : కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణను అత్యంత అవినీతి రాష్ట్రంగా మార్చేశారని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి నేత హరీశ్‌రావు విమర్శించారు. ఏ పని జరగాలన్నా కాంగ్రెస్ నేతలు కమీషన్లు అడుగుతున్నారని ఆరోపించారు. రహమత్‌నగర్‌లో పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌ను ఓడిస్తేనే ఆరు గ్యారంటీలు అమలవుతాయి. మా హయాంలో పేదల కోసం బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేశాం. అక్కడ పనిచేసే వైద్యులు, సిబ్బందికి జీతాలు ఇవ్వడం లేదు. ఔషధాలు కూడా ఉండటం లేదు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లే

2లో

## వెయ్యేండ్లు నిలిచేలా

# ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం

- రూ.251 కోట్ల నిధులు మంజూరు
- రాతి కట్టడాలతో శాశ్వత నిర్మాణం
- భక్తుల సౌకర్యార్థమే మరిన్ని ఏర్పాట్లు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



(ఆకాంక్ష న్యూస్)

ములుగు అక్టోబర్ 13 : అతిపెద్ద గిరిజన మహా జాతర భక్తుల కొంగుబంగారం మేడారం సమ్మక్క సారలమ్మఆలయాభివృద్ధికి ప్రభుత్వం 251 కోట్ల రూపాయిలు ఖర్చు చేయనున్నట్లు ఇన్‌ఛార్జి మంత్రి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం ములుగు జిల్లా ఎస్ఎస్ తాడ్వాయి మండలం మేడారంకు హెలికాప్టర్‌లో చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ ఎంపి.పోరిక బలరాం నాయక్ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఎస్.పి. శబరిష్, ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా పుష్ప గుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు.

2లో

## జూబ్లీహిల్‌లో

# కాంగ్రెస్ గుర్తుతో మజ్లిస్ పోటీ

- బిఆర్ఎస్, కాంగ్రెస్‌ల తీరును ప్రజలు గుర్తించారు
- బిజెపికే గెలుపు అవకాశాల ఉన్నాయి
- నేడు అభ్యర్థిని ప్రకటిస్తామన్న రామచంద్రరావు



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్,అక్టోబర్13 : జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికకు సంబంధించిన నోటిఫికేషన్ షెడ్యూల్ విడుదలైంది. ఇందుకు సంబంధించి ప్రధాన పార్టీలు వారి అభ్యర్థుల ఖరారుపై సన్నాహాలు మరింత దూకుడును పెంచాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మాట్లాడుతూ.. అనేక మంది విద్యావంతులు, మేధావులు బీజేపీలో చేరుతున్నారని.. మంగళవారం నాటికి జూబ్లీహిల్స్ బీజేపీ అభ్యర్థిని ప్రకటిస్తామన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో రామచందర్‌రావు మీడియాతో మాట్లాడారు .అక్కడ కాంగ్రెస్ పోటీ చేస్తుందా, లేక మజ్లిస్ పోటీ చేస్తుందా అనేది ప్రజలు గమనించాలని ఆయన అన్నారు. ప్రస్తుతం మజ్లిస్ అభ్యర్థి

2లో

# జూబ్లీహిల్స్‌లో మొదలైన నామినేషన్ల సందడి

- తొలిరోజు పదిమంది నామినేషన్లు దాఖలు

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 13 : జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉపఎన్నిక సందడి మొదలైంది. సోమవారం నామినేషన్లకు తొలిరోజు కావడంతో ఔత్సాహిక అభ్యర్థులు నామినేషన్లు వేశారు. తొలిరోజు నామినేషన్ల ప్రక్రియ పూర్తయ్యింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు మొదటి రోజు 10 నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్ వేసిన వారిలో ఇద్దరు రిజిస్టర్ పార్టీల అభ్యర్థులు ఉండగా.. 8 స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ వేశారు. తెలంగాణా పునర్నిర్మాణ సమితి తరఫున పూస శ్రీనివాస్ నామినేషన్ దాఖలు చేయగా.. నవతరం పార్టీ నుంచి అర్వపల్లి శ్రీనివాస రావు నామినేషన్ వేశారు. స్వతంత్ర అభ్యర్థులుగా సిలివేరు శ్రీకాంత్, పెసరకాయల పరీక్షిత్ రెడ్డి, చలిక చంద్ర శేఖర్, సపవత్

2లో

# న్యాయ వ్యవహారాల్లోనూ సాంకేతికత



- అందిపుచ్చుకుని ముందుకు సాగాలి
- లాఫెస్ట్ కార్యాక్రమం ప్రారంభించిన మంత్రి వివేక్

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 13 :న్యాయరంగంలో సాంకేతికత విపరీతంగా పెరిగిందని.. ఇప్పుడు టెక్నాలజీ వాడి న్యాయపరమైన పత్రాలు రాయొచ్చు, అనాలిసిస్ చేయొచ్చని మంత్రి వివేక్ అన్నారు. టెక్నాలజీ తో పాటు హ్యూమానిటీ ఉండాలని.. ఎందుకంటే హ్యూమానిటీ లేకపోతే దీర్ఘకాలం ఏ రంగంలో నిలబడలేమని అన్నారు. బాగ్ లింగంపల్లిలోని అంబేద్కర్ లా కాలేజీలో విద్వత 2025 లా ఫెస్ట్ కి ముఖ్య

2లో

# అత్యంత అవినీతి రాష్ట్రంగా తెలంగాణ



మొదటి పేజీ తరువాయి

కూలుస్తున్నారు.. పెద్దలవి కూల్చడం లేదని హరీశ్‌రావు ఆరోపించారు. ఆరు గ్యారంటీలు వంద రోజుల్లో అమలు చేస్తామని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం హామీలు ఇచ్చిందని.. 700 రోజులు దాటినా వాటిని అమలు చేయడం లేదని.. అందుకే అందుకే రేవంత్ రెడ్డికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సురుకు తగలాలని ప్రజలు కోరుకుంటున్నారని హరీశ్‌రావు అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక చాలా ముఖ్యమైన ఎన్నిక అని..యావత్ తెలంగాణ ప్రజలు జూబ్లీహిల్స్ వైపు చూస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ చిత్తు చిత్తుగా ఓడితే రేవంత్ రెడ్డికి కనువిప్పు కలుగుతుందని రాష్ట్ర ప్రజలు చూస్తున్నారన్నారు. లేకుంటే ఆరు గ్యారెంటీలు ఎగ్గొట్టినా, హామీలు అమలు చేయకపోయినా, హైడ్రా పేరిట పేదల ఇండ్లు కూల్చినా నాకే ఓటు వేశారని రేవంత్ అంటాడని చెప్పారు. ఉద్యోగాలు రావాలన్నా.. పింఛన్లు రావాలన్నా, పథకాలు అమలు కావాలన్నా, హైడ్రా ఆగాలన్నా బీఆర్ఎస్ పార్టీ గెలవాలి, మాగంటి సునీతా గెలవాలన్నారు. రెండేళ్లలో రేవంతు రెడ్డి రాష్ట్రాన్ని అవినీతిమయంగా చేసిందని.. కేసీఆర్ ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దితే, అత్యంత అవినీతి రాష్ట్రంగా తయారు చేసిందని మండిపడ్డారు. బిల్డింగ్ పర్మిషన్‌కు స్క్వేర్ ఫీట్‌కు రూ.75, ఫైనాన్స్ బిల్లు క్లియర్ కావాలంటే 12శాతం కమిషన్ ఇవ్వాలట అంటూ ఆరోపించారు. ఇళ్లు జాగ, భూముల సమస్యలు పరిష్కారం కావాలంటే 40 శాతం భూములు రాసివ్వాలట.. మొత్తం పర్సెంటేజీలు డిసైడ్ చేసిందని ధ్వజమెత్తారు. ఒకప్పుడు తెలంగాణ అంటే పెట్టుబడులకు స్వర్గధామమని.. తెలంగాణ ఏ పథకం ప్రారంభిస్తే దేశం మొత్తం ఆ పథకం ప్రారంభించేదని.. తెలంగాణ అనుసరిస్తే, దేశం ఆచరించేదన్నారు. ఒక రాష్ట్రం ఎట్ల ఉండాలో కేసీఆర్ తయారు చేస్తే, రాష్ట్రం, సీఎం ఎట్ల ఉండగూడదో రేవంతు తయారు చేసిందని విమర్శించారు. ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చారని.. గాంధీ టోపీలు పెట్టి ప్రజలను మోసం చేశారని.. కేసీఆర్ 350 బస్తీ దవాఖానలు ప్రారంభించారని.. ఉచితంగా పరీక్షలు చేసే విధంగా డయాగ్నోస్టిక్స్ సెంటర్లు ప్రారంభిస్తే రేవంత్ ప్రభుత్వం బస్తీ దవాఖానలకు సుస్తీ పట్టించిందని.. ఆరు నెలలుగా బస్తీ దవాఖానల వైద్య సిబ్బంది జీతాలు చెల్లించడం లేదు, మందులు లేవన్నారు. వాళ్లకు జీతాలు ఇవ్వకుండా మీకు వైద్య సేవలు అందకుండా రేవంత్ రెడ్డి చేస్తున్నాడని ధ్వజమెత్తారు. బస్తీ దవాఖానలు చూస్తే కేసీఆర్ గుర్తుకు వస్తారు, కాబట్టి బస్తీ దవాఖానల ఉనికి లేకుండా చేస్తున్నడని.. నీళ్ల బిల్లులు అధికంగా వసూలు చేస్తున్నారన్నారు. కేటీఆర్ మున్సిపల్ మంత్రిగా ఉన్నపుడు 20వేల లీటర్ల వరకు బిల్లులు లేవని.. రేవంతు వచ్చిండు బిల్లులు వసూలు చేస్తున్నారన్నారు. జూబ్లీహిల్స్‌లో గెలుపు మాగంటి సునీతమ్మ గెలుపు మాత్రమే కాదని.. తెలంగాణ ప్రజల గెలుపు అని తెలిపారు. హైడ్రా పెట్టి పెద్దోళ్ల ఇండ్లు కూల్చుతలేదు గానీ, పేదోళ్ల ఇండ్లు కూల్చుతున్నడని.. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మహేందర్ రెడ్డి చీఫ్ విప్, గాంధీల ఇండ్లు, భూములు హైడ్రాకు ఎందుకు కనబడటం లేదని.. గరీబోళ్ల ఇండ్లే హైడ్రాకు కనబడుతున్నాయా? అంటూ నిలదీశారు. 'హైడ్రా కతం హోనాహే.. కాంగ్రెస్ కో హరానేహే.. హైడ్రా బంద్ హోనాతో .. మాగంటి సునితమ్మకో జితానాహే' అన్నారు. కాంగ్రెస్ గెలిస్తే మీ ఇండ్ల ముందుకు బుల్డోజర్ వస్తది.. అది రావొద్దు అంటే సునితమ్మను గెలిపించాలని పిలుపునిచ్చారు. ముస్లింలను కాంగ్రెస్ దారుణంగా మోసం చేసిందని.. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మంత్రి ఇవ్వలేదన్నారు. కేసీఆర్ డిప్యూటీ సీఎం, హోం మినిస్టర్ ఇచ్చారని గుర్తు చేశారు. కేసీఆర్, మహమూద్ అలీ ఇద్దరే మొదట మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారన్నారు. షాదీ ముబారక్ కింద తులం బంగారం అన్నాడని.. తులం జాడ లేదు గానీ కల్యాణ లక్ష్మి చెక్కు ఏడాది దాటినా ఇవ్వడం లేదన్నారు. కేసీఆర్ కిట్ బందు, బతుకమ్మ చీర బందు, రంజాన్ తోఫా బంద్, ఓవర్సీస్ స్కాలర్ షిప్ బందు, దళిత బందు బందు, బీసీ బందు బందు, బస్తీ దవాఖాన ఖతం పట్టించారని ఆరోపించారు. హిందు, ముస్లీం అందరం కలిసి హైద్రాబాద్‌ను, తెలంగాణను కాపాడుకోవాలన్నారు. ఇది మాగంటి సునితమ్మ గెలుపు కాదని.. బీఆర్ఎస్ కార్యకర్తల గెలుపు, తెలంగాణ గెలుపుగా అందరం కలిసి కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ కార్యకర్తలు బాగా కలిసి పనిచేస్తున్నారని.. కేటీఆర్, తాను జూబ్లిహిల్స్‌ను ఆనుకొని ఉన్నామన్నారు.సునితమ్మకు కుడి, ఎడమ చెయ్యిగా ఉంటామని చెప్పారు. కార్యకర్తలకు ఆపద వస్తే, మెసేజ్ చేస్తే చాలు నేను, తలసాని, కేటీఆర్ ముందుంటామని స్పష్టం చేశారు. ఉద్యమాలు, పోరాటాలు బీఆర్ఎస్ పార్టీకి కొత్తకాదని.. భయపడాల్సిన అవసరం లేదన్నారు. కేసీఆర్ జూబ్లీహిల్స్ గెలిపించి బహుమతిగా ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ పార్టీ క్యాబినెట్‌ను దించి.. మనం కూడా కలిసి కట్టుగా కృషి చేయాలన్నారు. తమ్ముడు విష్ణువర్ధన్ రెడ్డి సునితమ్మకు తమ్ముడిగా ఎంతో కృషి చేస్తున్నారని.. ఎక్కడ చూసినా కేసీఆర్ కు ఓటు వేస్తాం అని అంటున్నారని.. పెద్ద మెజారిటీతో సునీతమ్మను గెలిపించాలని హరీశ్‌రావు కోరారు.

## ప్రధాని మోడీతో చంద్రబాబు భేటీ

### ఎపి పర్యటనకు ప్రత్యేకంగా ఆహ్వానం

న్యూఢిల్లీ,అక్టోబర్13 : ఢిల్లీ వెళ్లిన సిఎం చంద్రబాబు నాయుడు ప్రధాని నరేంద్రమోదీతో భేటీ అయ్యారు. 45 నిమిషాల పాటు ఈ భేటీ జరిగింది. వివిధ అంశాలపై చర్చించారు. సీఎం వెంట కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు ఉన్నారు. కర్నూలులో ఈ నెల 16న 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' కార్యక్రమానికి, విశాఖలో జరిగే సీఐఐ సదస్సుకు ప్రధానిని చంద్రబాబు ఆహ్వానించారు. ప్రజాసేవలో 25 ఏళ్లు గడిచిన సందర్భంగా ప్రధానికి అభినందనలు తెలిపారు. జీఎస్టీ సంస్కరణలపై ఏపీ తరపున ప్రధానికి కృతజ్ఞతలు చెప్పినట్లు భేటీ అనంతరం చంద్రబాబు చెప్పారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇదిలావుంటే 16న సిఎం శ్రీశైలం పర్యటన ఖరారు అయ్యింది. ఈ మేరకు ఏర్పాట్లు కూడా చేస్తున్నారు.

## న్యాయ వ్యవహారాల్లోనూ సాంకేతికత

మొదటి పేజీ తరువాయి

అతిథిగా మంత్రి వివేక్ వెంకటస్వామి హాజరయ్యారు. అక్టోబర్ 13 నుంచి 16వ తేదీ వరకు జరగనున్న లా ఫెస్టివల్‌ను మంత్రి వివేక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. 1990లలో ఉన్న పరిస్థితులు ఇప్పుడు 2020లలో పూర్తిగా మారిపోయాయని... న్యాయరంగంలో కూడా న్యాయమూర్తుల దృక్పథం, న్యాయవాదుల వైఖరి మారుతోందని అన్నారు. మనం కూడా వాటికి అనుగుణంగా మారాలని అన్నారు. నేను స్వయంగా ఒక ఇండస్ట్రియలిస్ట్ ని.. 5 లక్షల పెట్టుబడితో ప్రారంభించి, 2 వేల కోట్ల వ్యాపారం వరకు తీసుకువచ్చానని అన్నారు. ఇది సాధ్యమైంది కేవలం కష్టపడి, నిజాయితీగా పనిచేయడం వల్లే అని అన్నారు మంత్రి వివేక్. నేను మెడిసిన్ డాక్టర్, ఇండస్ట్రీ గురించి ఏమీ తెలియదు.. అయినా కానీ కామన్ సెన్స్, కష్టపడి పనిచేయాలనే ఆసక్తి వల్లే సాధించ గలిగానని అన్నారు.. ఏ రంగంలోనైనా విజయం కావాలంటే కష్టపడాలని, నిజాయితీగా ఉండాలని, మనుషుల సమస్యలు అర్థం చేసుకోవాలని అన్నారు. అంబేద్కర్ కళాశాల ఈ సారి దేశవ్యాప్తంగా విద్యార్థులను ఆహ్వానిస్తూ ఇలాంటి ఉత్సవం నిర్వహించడం గొప్ప విషయమని... కాకా కేవలం 10వ తరగతి చదివినవారు అయినా, పేదలకు విద్య అందించాలి, అవకాశాలు కల్పించాలి అన్న దృక్పథంతో ఉన్నారని అన్నారు. ఆ దృష్టిని ముందుకు తీసుకెళ్లడం మన బాధ్యత అని అన్నారు మంత్రి వివేక్. ఈ కళాశాల 80 శాతం మార్కులు సాధించిన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇవ్వడం ఒక గొప్ప ఆలోచన అని... ఇది పోటీని, కృషిని పెంచుతుందని అన్నారు మంత్రి వివేక్. మా కుటుంబం కార్మిక ఉద్యమం నేపథ్యంతో ఉందని... నేను కార్మిక శాఖ మంత్రిగా కొత్త చట్టాలపై పనిచేశానని... ముఖ్యంగా గిగ్ వర్కర్లకు చట్టబద్ధమైన రక్షణ ఉండేలా ఒక చట్టం రాబోతోందని అన్నారు. అలాగే పదేళ్లుగా పెరగని కనీస వేతనాల వ్యవస్థను సరిచేయడం కూడా జరుగుతోందని అన్నారు.

## జూబ్లీహిల్‌లో కాంగ్రెస్ గుర్తుతో మజ్లిస్ పోటీ

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ గుర్తుపై పోటీ చేస్తున్నాడు. హస్తం గుర్తుతోనే పతంగిని ఎగరేస్తున్నారు. ఇది జూబ్లీహిల్స్ ప్రజలను మోసం చేయడమే అని అన్నారు. ఇకపోతే, జూబ్లీహిల్స్‌ను ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యం చేశాయని.. అక్కడ ఒక్క ప్రభుత్వ కార్యాలయం కూడా లేదన్నారు. ఇంకా కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని.. అవన్నీ 420 కేసులే అన్నారు. బీజేపీనే గెలిపించాలని ప్రజలను కోరుతున్నామని ఆయన అన్నారు. నిజమైన ప్రతిపక్షంగా మేమే కాంగ్రెస్‌ను నిలదీస్తాం అని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, బిఆర్ఎస్ పార్టీలో గెలిచినవాళ్లు ఆ పార్టీలో ఉంటారో లేదో తెలియదన్నారు. చివరికి వాళ్లు పార్టీ మారక తప్పదని.. పార్లమెంట్ ఎన్నికలలో మరో పార్టీ నుండి బి ఫార్మ్ తీసుకుని పోటీ చేసే పరిస్థితి వస్తుందని అన్నారు. జూబ్లీహిల్స్ లో బీజేపీ గెలుస్తుందనే నమ్మకం మాకు ఉందని ధీమా వ్యక్తం చేశారు. ఉప ఎన్నికలో కాంగ్రెస్ పోటీ చేస్తోందా?మజ్లిస్ పోటీ చేస్తోందా? అని భాజపా ప్రశ్నించారు. కాంగ్రెస్ గుర్తుపై మజ్లిస్ అభ్యర్థి పోటీ చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గతంలో మజ్లిస్ నుంచి పోటీ చేశారన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత మజ్లిస్ అధినేతను ఆయన కలిశారని ఆరోపించారు. జూబ్లీహిల్స్ ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పాలనను జూబ్లీహిల్స్ ప్రజలు చూశారు. ఈ రెండు పార్టీలు నగరాన్ని అధ్వానంగా తయారు చేశాయి. విశ్వనగరం చేస్తామన్న భారత రాష్ట్ర సమితి.. విషాద నగరంగా మార్చింది. జూబ్లీహిల్స్ ప్రజలు భాజపాను ఆదరించాలి. నియోజకవర్గంలోని మేధావులు, సినీ ప్రముఖులు మా పార్టీకి ఓటు వేస్తారని ఆశిస్తున్నామని ఆయన తెలిపారు.

## బెంగాల్ తరహాలో జార్ఖండ్‌లో ఘటన

### - రాంచిలో 14 ఏళ్ల బాలికపై గ్యాంగ్ రేప్

### - ఐదుగురు దుండగులను అరెస్ట్ చేసిన పోలీసులు

రాంచి,అక్టోబర్13 : అమ్మాయిలు బయటకు వెళ్లాలంటేనే భయపడుతున్నారు. నిత్యం ఏదో ఒక ప్రాంతంలో ఆడవారిపై అఘాయిత్యాలు జరుగుతున్నాయి. బెంగాల్ మెడికోపై అత్యాచార ఘటన మరవక ముందే జార్ఖండ్‌లో ఓ ఘటన కలచివేసింది. ఇలాంటి ఘటనలను అరికట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు చేసినా.. కామాంధుల్లో మార్పు రావడం లేదు. పశ్చిమ బెంగాల్ లో ఓ వైద్య విద్యార్థినిపై గ్యాంగ్ రేప్ జరిగింది. ఈ ఘటన మరువక ముందే తాజాగా జార్ఖండ్ లో అదే తరహా ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... జార్ఖండ్ రాజధాని రాంచీలోని రతు ప్రాంతంలో 14 ఏళ్ల బాలిక తన కుటుంబంతో నివాసం ఉంటుంది. అయితే ఆదివారం ఆ బాలికపై కామాంధులు కాటేశారు. రాత్రి సమయంలో 9 మంది వ్యక్తులు ఆ బాలికపై అత్యాచారం చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేశారు. సోమవారం పలు ప్రాంతాల్లో పోలీసులు దాడులు నిర్వహించి ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. బాలికకు వైద్య పరీక్షలు కూడా నిర్వహించామని పోలీస్ సూపరింటెండెంట్ ప్రవీణ్ పుష్కర్ తెలిపారు. మిగిలిన నలుగురు నిందితులను పట్టుకునేందుకు గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని ఎస్పీ తెలిపారు. అలానే నిందితులపై పోక్సో చట్టంలోని వివిధ సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశామని రతు పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జి అధికారి రాం నారాయణ్ సింగ్ తెలిపారు.

## చిరుత దాడిలో చిన్నారి మృతి

### వలవేసి చిరును పట్టేసిన అధికారులు

పుణె,అక్టోబర్13 : పొలంలో పని చేస్తున్న తాతకు తాగునీరు తీసుకెళ్తున్న ఐదేళ్ల చిన్నారిపై చిరుత పులి దాడి చేసింది. ఈ ఘటన మహారాష్ట్రలోని పుణెలో చోటుచేసుకుంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. పింపార్ఖేడ్ గ్రామంలో ఆదివారం తమ ఇంటి సమీపంలోని పొలంలో పని చేస్తున్న తాతకు మంచినీళ్లు ఇవ్వడానికి శివన్య శైలేష్ బొంబే అనే ఐదేళ్ల చిన్నారి వెళ్లింది. ఆ సమయంలో అక్కడే నక్కిఉన్న చిరుతపులి ఒక్కసారిగా చిన్నారిపై దాడి చేసి పొలాల్లోకి ఈడ్చుకుపోయింది. దీన్ని గమనించిన అక్కడే పనిచేస్తున్న కొందరు వ్యక్తులు కర్రలతో చిరుతను తరమడంతో కొద్ది దూరంలో చిన్నారిని వదిలి వెళ్లిపోయింది. వెంటనే ఆసుపత్రికి తరలించినా చిన్నారి మెడకు తీవ్ర గాయాలవడంతో ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధరించారు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు, అటవీశాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

## జూబ్లీహిల్స్‌లో మొదలైన నామినేషన్ల సందడి

మొదటి పేజీ తరువాయి

సుమన్, వేముల విక్రమ్ రెడ్డి, ఇబ్రహీం ఖాన్ తో పాటు మరో ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. షెడ్యూల్ ప్రకారం టర్నింగ్ అధికారి సోమవారం నోటిఫికేషన్ రిలీజ్ చేశారు. షేక్ పేట్ ఎమ్మార్వో ఆఫీసులో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కూడా ప్రారంభం అయ్యింది. అక్టోబర్ 21వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. 22వ తేదీన దాఖలైన నామినేషన్ పరిశీలన ఉంటుంది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక కోసం నామినేషన్ల స్వీకరణ ప్రారంభం అయిన రోజు సోమవారం ఫస్ట్ నామినేషన్ దాఖలు అయ్యింది. సిలివేరు శ్రీకాంత్ అనే వ్యక్తి రెండు సెట్ల నామినేషన్ పత్రాల దాఖలు చేశారు. ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నాడు. స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు సిలివేరు శ్రీకాంత్. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి నవీన్ యాదవ్. బీఆర్ఎస్ పార్టీ నుంచి మాగంటి సునీత పోటీ చేస్తున్నారు. బీజేపీ అభ్యర్థి ఎవరు అనేది ఇంకా ఫైనల్ కాలేదు. సిట్టింగ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఉప ఎన్నిక జరుగుతుంది. బీఆర్ఎస్ పార్టీ నుంచి గోపీనాథ్ భార్య సునీత బరిలోకి దిగుతున్నారు.

## కొత్త మద్యం పాలసీపై పిటిషన్

మొదటి పేజీ తరువాయి

శాఖను ఆదేశించాలని పిటిషనర్ విజ్ఞప్తి చేశాడు. లిక్కర్ పాలసీపై జారీ చేసిన జీవోను కొట్టివేయాలని కోరాడు. దీనిపై ఆబ్కారీశాఖ కమిషనర్‌కు నోటీసులు జారీ చేస్తూ విచారణను హైకోర్టు రెండు వారాలకు వాయిదా వేసింది.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అక్రమాలు

మొదటి పేజీ తరువాయి

గాంధీ ఓటు చోరీ అవుతోందని అంటుంటే, జూబ్లీహిల్స్‌లో మాత్రం కాంగ్రెస్ నేతలే ఓటు చోరీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 20 వేల దొంగ ఓట్లని సృష్టించారని ఫైర్ అయ్యారు. ఆధారాలతో సహా రాష్ట్ర ఎన్నికల సంఘానికి పిర్యాదు చేశానని తెలిపారు. కొవ్వూరి కార్తీక్ పేరుతో మూడు చోట్ల ఓట్లు ఉన్నాయని.. దీపక్ శర్మ అనే వ్యక్తికి రెండు చోట్ల ఓట్లు ఉన్నాయని ఆరోపించారు. కింది స్థాయి అధికారులు కాంగ్రెస్‌తో కుమ్మక్కై దొంగ ఓట్లను సృష్టించారని మండిపడ్డారు. దొంగ ఓట్ల పైన విచారణ జరగాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌తో కుమ్మక్కైన కింది స్థాయి అధికారులపైన చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని కోరారు. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక నామినేషన్ ప్రక్రియ పూర్తి అయ్యేలోపు 20 వేల దొంగ ఓట్లను తొలగించాలని డిమాండ్ చేశారు. నిష్పక్షపాతంగా జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక జరగాలని మాజీ మంత్రి కేటీఆర్ కోరారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నోటిఫికేషన్ విడుదల

మొదటి పేజీ తరువాయి

అదేరోజు ఫలితం ప్రకటిస్తారు. అభ్యర్థులు తమ నామినేషన్లను షేక్‌పేట్ తాసీల్దార్ కార్యాలయంలోని రిటర్నింగ్ అధికారికి సమర్పించాలి. నామినేషన్లను ఫారం-2బిలో దాఖలు చేయాల్సి ఉంటుంది. అభ్యర్థి తప్పనిసరిగా ఫారం-26లో అఫిడవిట్‌ను సమర్పించాలి. అన్ని పత్రాలపై అభ్యర్థి సంతకం, నోటరీ సంతకం, నోటరీ సీల్‌తో నోటరైజ్ చేయాలి. అక్టోబర్ 19 ఆదివారం, అక్టోబర్ 20 దీపావళి తేదీల్లో పబ్లిక్ సెలవులు కారణంగా నామినేషన్లను స్వీకరించబడవు. ఇక ఈ ఉప ఎన్నికల్లో పోటీ చేయడానికి అభ్యర్థికి కనీసం 25 సంవత్సరాలు నిండి ఉండాలి. గుర్తింపు పొందిన పార్టీల అభ్యర్థులకు నియోజకవర్గానికి చెందిన ఒక్క ఓటరు ప్రపోజర్‌గా ఉండాలి. ఇతర అభ్యర్థులకు మాత్రం నియోజకవర్గానికి చెందిన పది మంది ఓటర్లు ప్రపోజర్లుగా ఉండాలి. అలాగే సెక్యూరిటీ డిపాజిట్ విషయానికి వస్తే జనరల్ కేటగిరీకి రూ.10,000, ఎస్సీ/ఎస్టీ కేటగిరీకి కుల ధృవీకరణ పత్రంతో పాటు రూ.5,000 నగదు చెల్లించాలి.

## ఐపిఎస్ అధికారి పూరన్ కుటుంబానికి భట్టి పరామర్శ

మొదటి పేజీ తరువాయి

విక్రమార్క సోమవారం పరామర్శించారు. పూరన్ కుమార్ సహచరి ఐఏఎస్ అమనీత్‌ను, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఐపీఎస్ అధికారి ఆత్మహత్యకు దారితీసిన పరిస్థితులను డిప్యూటీ సీఎం అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం పూరన్ కుమార్ కుటుంబానికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పూరన్ కుమార్ సహచరి ఐఏఎస్ అమనీత్, కుటుంబ సభ్యులతో సీఎం రేవంత్ రెడ్డితో భట్టి ఫోన్‌లో మాట్లాడించారు. సీఎం రేవంత్ బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారని.. పూరన్ కుమార్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారని ఈ సందర్భంగా భట్టి విక్రమార్క తెలిపారు. పూరన్ కుమార్ సహచరి ఐఏఎస్ అమనీత్‌ను పరామర్శించడానికి వచ్చిన హర్యానా చీఫ్ సెక్రటరీ అనురాగ్ రస్తోగితో డిప్యూటీ సీఎం విక్రమార్క మాట్లాడారు. ఈ ఘటనకు సంబంధించి సూసైడ్ నోట్ ఆధారంగా ఎంత పెద్ద వాళ్ళు ఉన్నా కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించి పూరన్ కుమార్ కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.

## మాజీ ఎమ్మెల్యే కొండా లక్ష్మారెడ్డి కన్నుమూత

మొదటి పేజీ తరువాయి

జిల్లా చేవెళ్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నగరంలోని మహా ప్రస్థానంలో మధ్యాహ్నం ఆయన అంత్యక్రియలు జరగనున్నాయని కుటుంబసభ్యులు తెలిపారు. ఈయన కాంగ్రెస్ లో వివిధ హోదాల్లో పనిచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏపీసీసీ ప్రతినిధి, గ్రీవెన్స్ సెల్ ఛైర్మన్‌తో పాటు పలు కీలక బాధ్యతలను లక్ష్మారెడ్డి నిర్వర్తించారు. 1999, 2014లో హైదరాబాద్ లోక్‌సభ స్థానం నుంచి ఓటమి పాలయ్యారు. జర్నలిజం పట్ల మక్కువతో లక్ష్మారెడ్డి 1980లో స్థానిక వార్తా సంస్థ ఎన్ఎస్ఎస్ మొదలుపెట్టారు. జూబ్లీహిల్స్ జర్నలిస్ట్స్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ, ప్రెస్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ అధ్యక్షుడిగా కూడా ఆయన సేవలందించారు. ఉమ్మడి ఏపీలో మంత్రిగా పనిచేసిన కొండా వెంకట రంగారెడ్డి మనవడు లక్ష్మారెడ్డి కావడం గమనార్హం. ఆయన మరణ వార్త తెలిసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, రాజకీయ నేతలు సంతాపం ప్రకటించారు. చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కొండా లక్ష్మా రెడ్డి మృతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఎన్ఎస్ఎస్ వార్తా ఏజెన్సీ స్థాపకుడిగా, ఎమ్మెల్యేగా, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా, జూబ్లీహిల్స్ జర్నలిస్ట్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ప్రెసిడెంట్ గా ఆయన సేవలందించారని కొనియాడారు. లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులకు సీఎం సానుభూతి తెలియజేశారు. లక్ష్మారెడ్డి మృతిపట్ల ప్రెస్ అకడామ ఛైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ అమర్, ఆర్ఎన్ఎ న్యూస్ ఏజెన్సీ ఎడిటర్ రఘు అవ్వారు, జర్నలిస్ట్ సంఘాల నేతలు నరేందర్ రెడ్డి, విరాహత్ అలీ తదితరులు సంతాపం ప్రకటించారు.

## సంక్షేమహాస్టళ్లకు సత్వర చికిత్స

మొదటి పేజీ తరువాయి

ఏరియలవారీగా హాస్టళ్లను సమీపంలో ఉన్న మెడికల్ కళాశాలలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్‌తో లింక్ చేయాలని ఆదేశించారు. తరచూ హాస్టళ్లను సందర్శించి హెల్త్ చెకప్స్ చేసేలా చూడాలన్నారు. రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్లకు సంబంధించి.. ప్రతీ నెలా గ్రీన్ ఛానల్‌లో నిధులు అందించేందుకు యాక్షన్ ప్లాన్ రూపొందించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పూర్తి డేటాతో సంక్షేమ హాస్టళ్ల వ్యవస్థలో జవాబుదారీతనం కనిపించాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతను సాంకేతిక పరిజ్ఞానంతో తనిఖీ చేయాలన్నారు. విద్యార్థులకు సరైన పోషకాలతో కూడిన పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి హాస్టల్‌లో మౌలిక సదుపాయాలపై పూర్తి స్థాయి డేటాను సాంకేతిక పరిజ్ఞానంతో ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించేందుకు ప్రత్యేక విధానం అనుసరించాలని, హాస్టళ్లను సమీపంలోని వైద్య కళాశాలలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లకు అనుసంధానం చేయాలని సీఎం సూచించారు. అధికారులు తరచూ హాస్టళ్లను సందర్శించి ఆరోగ్య తనిఖీలు చేయాలని దిశానిర్దేశర చేశారు.

## బొగ్గు గనుల ప్రైవేటీకరణకు కుట్ర

మొదటి పేజీ తరువాయి

విమర్శలు గుప్పించారు. విద్యుత్ చట్ట సవరణ ప్రతిపానను కేంద్ర ప్రభుత్వం ఈ నెల 9న చేసిందని తెలిపారు. దీనిపై నెల రోజుల పాటు ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టనుందని పేర్కొన్నారు. గతం కంటే దుర్మార్గమైన అంశాలు ఇందులో ఉన్నాయని ఆరోపించారు. వినియోగదారుల, కేంద్ర ప్రభుత్వం తీసుకోచ్చిన ఈ విధానం ద్వారా అదానీ కంపెనీలకు అధిక లాభం కలగనుందని బీవీ రాఘవులు ఆరోపించారు. విద్యుత్ పంపిణీ సంస్థలను ప్రైవేటీకరించే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. దీని ద్వారా రైతాంగానికి, ఉచిత గృహ విద్యుత్ పొందుతున్న వారందరికీ తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు. విద్యుత్ రంగాన్ని ప్రైవేటు పరం చేయడం.. అదానీ కంపెనీలకు మేలు చేసేందుకు చేసిందే అని విమర్శించారు. జూలై 25న సీఎం రేవంత్ రెడ్డి ఒక ప్రకటన చేశారని గుర్తుచేశారు. మూడవ విద్యుత్ పంపిణీ సంస్థ ఏర్పాటు చేస్తామని అన్నారని చెప్పారు.



# వసతి గృహాలకు పంపిణీ చేసే సరుకుల ధరలు పెంచడం హర్షణీయం

పెద్దపల్లి టౌన్ (ఆకాంక్ష) : రాష్ట్రంలోని వసతి గృహాలకు సరఫరా చేసే సరుకుల ధరలను పెంచడం హర్షణీయమని తెలంగాణ గురుకుల కాంట్రాక్టర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొంకటి లింగమూర్తి, కోశాధికారి భాస్కర్ అనిల్,ఆర్గనైజింగ్ కార్యదర్శి నాగపురి మనోహర్ తెలిపారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ గురుకుల అసోసియేషన్ తరపున ప్రభుత్వానికి వసతి గృహాల సప్లైదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఇతర అధికారులకు విన్నవించామని పేర్కొన్నారు. గత జూన్ నుండి వసతి గృహాలకు క్యాటరింగ్ కిరాణ, చికెన్, మటన్, కూరగాయలు పాత రేట్లతోనే వేస్తున్నామని దానివల్ల ఆర్థికంగా నష్టపోతున్నామని ప్రభుత్వానికి తెలియజేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రేట్లు పెంచడం వల్ల కొంత ఉపశమనం కలిగిందని కాంట్రాక్టర్లు వాపోయారు. మార్కెట్లో ఉన్న రేట్ల ప్రకారం మరోసారి పెంచాలని కోరారు. సరుకుల రేట్లు పెంచినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.



# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

మంథని రూరల్,అక్టోబర్ 13(ఆకాంక్ష) : ముత్తారాం మండల పరిధిలోని అడవి శ్రీరాంపూర్ గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఎడ్ల మల్లయ్య కుమారుడు ఎడ్ల అజయ్ ఇటీవల మరణించగా, ఆయన కుటుంబాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు పరామర్శించారు. మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మంత్రి, కుటుంబ సభ్యులను ఓదార్చి వారి ఆవేదనను పంచుకున్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గ్రామ ప్రజలతో మాట్లాడిన శ్రీధర్ బాబు, స్థానిక సమస్యలపై కూడా వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ముత్తారాం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్ల బాలాజీ, మండల మైనార్టీ అధ్యక్షుడు వాజిద్ పాషా, సీనియర్ నాయకుడు లక్కమ్ ప్రభాకర్‌తో పాటు స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



# పలు కుటుంబాలను పరామర్శించిన పుట్ట మధుకర్

మంథని అక్టోబర్ 13 (ఆకాంక్ష) : మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ సోమవారం ముత్తారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో పర్యటించి, ఇటీవల మృతిచెందిన కుటుంబాలను పరామర్శించారు.ఓడేడు గ్రామంలో మరణించిన కంకణాల లక్ష్మీ, పూదరి స్వరూప, దాసరి ఓదమ్మ, ఎర్రవెల్లి లింగారావు కుటుంబాలను పరామర్శించి, పుట్ట మధుకర్ ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న అల్లాడి రవీందర్ రావును కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తదుపరి ముత్తారం గ్రామానికి వెళ్లి ఇటీవల మృతిచెందిన పింగిలి మాణిక్యమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ కార్యక్రమంలో ముత్తారం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాటి రవీందర్ రావు, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నూనె కుమార్, ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షుడు అలువోజు రవీందర్, సీనియర్ నాయకులు చల్ల సమ్మయ్య, అమ్ము కుమార్, గుడి శ్రీనివాస్, తూండ్ల చందు తదితరులు పాల్గొన్నారు.

# సీఐటీయూ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ మహాసభలు






పెద్దపల్లిటౌన్,అక్టోబర్ 13 (ఆకాంక్ష): తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) పెద్దపల్లి మండల నాలుగో మహాసభలు పెద్దపల్లి మండల కేంద్రంలోని పాత ఎంపీడీవో కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సభకు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గత మూడు సంవత్సరాల యూనియన్ ఉద్యమాలు, సాధించిన విజయాలను సమీక్షించి, భవిష్యత్ కార్యాచరణపై చర్చ జరిగింది. అనంతరం కొత్త మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల గౌరవాధ్యక్షుడు మామిడిపల్లి తిరుపతి, మండల అధ్యక్షుడు డి. కనుకయ్య, ప్రధాన కార్యదర్శి జంగపల్లి నరేష్, కోశాధికారి బి. అశోక్ గా ఎంపికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఎం. ముస్తఫా, సిలువెరీ నర్సయ్య, సహాయ కార్యదర్శులుగా మల్లారపు మల్లేష్, దుర్శెట్టి రాజేశం బాధ్యతలు స్వీకరించారు.కమిటీ సభ్యులుగా ఎస్. శ్రీకాంత్, బాలరాజు, గుండేటి ప్రభాకర్, నరసయ్య, నీలి స్వప్న, కండి శంకరమ్మ, కొత్త శ్రీధర్, బుర్ర రమేష్, కోట అరవింద్, ఇజ్రాయిల్, మో%శీ%దేద్దుల శ్రీనివాస్, సంపత్, ప్రణయ్, నరేష్ లు ఎన్నుకోబడ్డారు.మహాసభలో పెద్దపల్లి మండలానికి చెందిన గ్రామ పంచాయతీ సిబ్బంది, యూనియన్ సభ్యులు భారీగా పాల్గొన్నారు.

# దివంగత నేత కామ్రేడ్ గుండా మల్లేష్ 5వ వర్ధంతి ఘనంగా నిర్వహణ

## – సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో నివాళు లర్పించిన నాయకులు

బెల్లంపల్లి, అక్టోబర్ 13 (ఆకాంక్ష) : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పట్టణ సమితి ఆధ్వర్యంలో దివంగత నేత కామ్రేడ్ గుండా మల్లేష్ 5వ వర్ధంతి సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి అధ్యక్షత వహించారు. సభ ప్రారంభంలో సిపిఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి కామ్రేడ్ రాముడు లక్ష్మణ్ గుండా మల్లేష్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన వర్ధంతి సభలో ఆయన మాట్లాడుతూ గుండా మల్లేష్ సామాన్య రైతు కుటుంబంలో జన్మించి అంచెలంచెలుగా ఎదిగి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ప్రజాసేవలో నిలిచారని తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు ప్రజా సమస్యలపై పోరాడిన మహా నాయకుడని పేర్కొన్నారు.కామ్రేడ్ గుండా మల్లేష్ 1983, 1985, 1994, మరియు కొత్తగా ఏర్పడిన బెల్లంపల్లి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా నాలుగు సార్లు ఎన్నికై ప్రజా శ్రేయస్సు కోసం పనిచేశారని గుర్తుచేశారు. భూమిలేని వారికి భూములు, ఇల్లు లేని వారికి ఇండ్లు కట్టిపంచిన ఆయన జీవితం నేటి రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలుస్తుందని రాముడు లక్ష్మణ్ అన్నారు. ప్రస్తుత కాలంలో సర్పంచ్ లేదా కౌన్సిలర్ గెలిచిన వారు సంపద కోసం పరిగెత్తుతుంటే, గుండా మల్లేష్ గారు ప్రజల కోసం నిస్వార్థంగా కృషి చేశారని వ్యాఖ్యానించారు. ఎఐటియుసి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ మిట్టపల్లి వెంకట్ స్వామి మాట్లాడుతూ గుండా మల్లేష్ తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. శ్రీకృష్ణ కమిటీ ముందు తెలంగాణ అవసరాన్ని బలంగా వినిపించి, సిపిఐ శాసనసభ పక్ష నేతగా తెలంగాణ సాధనలో పోరాడిన నేతగా ఆయన చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. కార్మికులు, కర్షకులు, బడుగు వర్గాల కోసం ఆయన పోరాటం చిరస్మరణీయమని తెలిపారు. జిల్లా కార్యవర్గ సభ్యుడు చిప్ప నరసయ్య మాట్లాడుతూ గుండా మల్లేష్ పోరాట స్ఫూర్తి ప్రస్తుత పరిస్థితుల్లో అత్యవసరమని అన్నారు. ఆయన చూపిన దారిలో పార్టీ శ్రేణులు ప్రజా ప్రయోజనాల కోసం నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కామెర మల్లయ్య మాజీ ఎంపీపీ, మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, మహిళా సమాఖ్య సీనియర్ నాయకురాలు గుండా సరోజ, జిల్లా అధ్యక్షులు బొల్లం సోని, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు కొంకుల రాజేష్, పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్, బికేఎంయు జిల్లా కార్యదర్శి గుండా చంద్ర మాణిక్యం, డిహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు డి.ఆర్. శ్రీధర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు రత్నం రాజం, అంకుశం సీనియర్ నాయకుడు మూల శంకర్ గౌడ్, పట్టణ కౌన్సిల్ సభ్యులు బండారి శంకర్, శనిగారపు రాజేందర్, స్వామిదాస్, రత్నం ఐలయ్య, ప్రభుదాస్, గుండా ప్రశాంత్, గుండా శంకర్, గోలేటి రాయలింగు, కే. తిరుపతి, బియ్యాల పద్మ, బూర్ల సమ్మయ్య, లక్ష్మి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా ఇసుక రవాణా చేసిన నాలుగు ట్రాక్టర్లు స్వాధీనం



మంథని, అక్టోబర్ 13 (ఆకాంక్ష) :మంథని మండలం గోపాల్పూర్ మానేరు వాగు వద్ద అక్రమంగా ఇసుకను తవ్వి రవాణా చేస్తున్న వారిపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను దొంగతనంగా రవాణా చేస్తున్న నలుగురు ట్రాక్టర్లను మంథని ఎస్ఐ దేగా రమేష్ ఆధ్వర్యంలోని పోలీసు బృందం సోమవారం ఉదయం పట్టుకోవడంలో విజయం సాధించింది.ఈ దాడిలో గోపాల్పూర్ వాగు నుండి ఇసుకను తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను పోలీసులు స్వాధీనం చేసుకుని, వాటిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనలో అక్కపల్లి గ్రామానికి చెందిన వేల్పుల అశోక్, గోపాల్పూర్ గ్రామానికి చెందిన అక్కపాక శశికుమార్, మంథని పట్టణానికి చెందిన రాచర్ల నాగరాజు, ఖమ్మం జిల్లాలోని పెల్లి గ్రామానికి చెందిన పర్ష ఓదెలు, పొన్నాల సురేష్, కటకం సదయ్యలపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు.అధికారుల అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తవ్వి రవాణా చేసే వారిని ఎవరైనా క్షమించబోమని హెచ్చరించారు. ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై పోలీసులు నిరంతరం నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకుంటారని స్పష్టం చేశారు. స్థానికులు మాట్లాడుతూ మానేరు వాగు ప్రాంతంలో కొంతకాలంగా జరుగుతున్న ఇసుక దోపిడీపై పోలీసులు చర్యలు ప్రారంభించడంతో కొంత ఉపశమనం కలిగిందని అభిప్రాయపడ్డారు. ఇకనైనా ఇసుక మాఫియాపై కఠినంగా వ్యవహరించి చట్టం ముందర వారిని నిలిపి శిక్షించాలని ప్రజలు కోరుతున్నారు.




# నిజాయితీకి నిదర్శనంగా నిలిచిన ఆటో డ్రైవర్

పెద్దపల్లిటౌన్,అక్టోబర్ 13 (ఆకాంక్ష): నేటి కాలంలో డబ్బు కంటే విలువైనది నిజాయితీ అని ఓ ఆటో డ్రైవర్ చాటి చెప్పి ఇతరులకు పెద్దపల్లిలో ఆదర్శంగా నిలిచాడు. రంగంపల్లి గ్రామానికి చెందిన పర్లేళ్ల లక్ష్మి అనే మహిళ ఉదయం తన పని నిమిత్తం రంగంపల్లి నుండి జెండా చౌరస్తాకు ఆటోలో ప్రయాణించింది. ఆ క్రమంలో ఆమె చేతి సంచి అనుకోకుండా ఆటోలో మరిచిపోయింది.తరువాత ఆ ఆటో డ్రైవర్ కుంభాల ప్రభుదేవ తన ఆటోను పరిశీలించే సమయంలో ఆ సంచి కనిపించడంతో ఎటువంటి ఆలోచన లేకుండా పెద్దపల్లి టౌన్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి వివరాలు అందజేశాడు. ఆయన ఇచ్చిన సమాచారంపై స్పందించిన ఎస్ఐ లక్ష్మణ్ రావు ఆ మహిళను గుర్తించి పిలిపించి, ఆ సంచిని ఆమెకు తిరిగి అందజేశారు. ఆమె తన సంచిని తనిఖీ చేయగా దానిలో ఉన్న ?17,000 నగదు యథావిధిగా ఉండటాన్ని చూసి ఆనందం వ్యక్తం చేశారు.ప్రభుదేవ చూపిన నిజాయితీ నేటి సమాజానికి ఆదర్శం అని ఈ సందర్భంగా కొనియాడారు.ఆటో డ్రైవర్ ప్రభుదేవను ఎస్ఐ లక్ష్మణ్ రావు ప్రత్యేకంగా అభినందించి, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. స్థానికులు కూడా ప్రభుదేవ నిజాయితీని కొనియాడుతూ, ఇటువంటి వ్యక్తులు సమాజంలో మరింత ప్రోత్సాహం పొందాలని అభిప్రాయపడ్డారు.

# మొసళ్ల మడుగులో జారి పడి వ్యక్తి మృతి

## – గ్రామంలో విషాద ఛాయలు





మంథని,అక్టోబర్ 13(ఆకాంక్ష) : మంథని మండలం ఖాన్సాయిపేట గ్రామ పరిధిలోని ఎల్ మడుగులో సోమవారం చోటు చేసుకున్న దుర్ఘటన స్థానికులను కలచివేసింది. గ్రామానికి చెందిన యువ రైతు గావిడి సూరి (25) మృతదేహం గాలింపు చర్యల అనంతరం మడుగులో నుంచి లభించింది.వివరాల్లోకి వెళితే.. సూరి తన పొలం వద్ద మోటార్ చెడి పోవడంతో, ఇద్దరు వ్యక్తుల సహాయంతో మోటార్ బయటకు తీయడానికి వెళ్లాడు. ఈ క్రమంలో మోటార్‌ను వెలికి తీయాలనే ప్రయత్నంలో నీటిలో జారి మడుగులో పడిపోయాడు. నీరు ఎక్కువగా ఉండడంతో బయటకు రాలేక గల్లంతయ్యాడు.సదరు మడుగులో మొసళ్ళు సంచరిస్తుంటాయని స్థానికులు తెలిపారు. “మొసళ్ళు లాగి వెళ్లి ఉండవచ్చని” గ్రామస్థులు అనుమానం వ్యక్తం చేశారు. ఈ సమాచారంతో మంథని పోలీస్, ఫైర్ సిబ్బంది, రెవెన్యూ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని సుమారు ఏడు గంటలపాటు గాలింపు చర్యలు చేపట్టారు.దీంతో చివరకు సాయంత్రం సమయంలో సూరి మృతదేహం లభించింది. మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం మంథని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో గ్రామమంతా శోకసంద్రంగా మారింది.యువ రైతు మృతిపై గ్రామ ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ కుటుంబానికి సానుభూతి తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.




# హన్మకొండ కలెక్టరేట్‌లో మహిళా సిబ్బందిపై అత్యాచారయత్నం

హనంకొండ, అక్టోబర్ 13(ఆకాంక్ష న్యూస్): కలెక్టరేట్‌లోనే తోటి మహిళా సిబ్బందిపై అత్యాచారం చేసేందుకు ప్రయత్నించిన ఎస్టాబ్లిష్మెంట్ డిపార్ట్మెంట్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న ఇర్ఫాన్ సోహెల్ నిందితుడి దాడి నుండి తప్పించుకొని సుబేదారి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన బాధితురాలు. కలెక్టరేట్‌లోనే అత్యాచారయత్నానికి పాల్పడ్డాడంటే అతనికి పై స్థాయి అధికారుల అండదండలు ఉన్నాయని స్థానికుల ఆరోపణలు. ఇర్ఫాన్ సోహెల్‌ను సస్పెండ్ చేసిన కలెక్టర్. లైంగిక వేధింపులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసిన పోలీసులు

# సరస్వతి నిలయంగా మంథని అభివృద్ధి

## - 45 కోట్లతో ఏటీసీ మంజూరు - మంత్రి శ్రీధర్ బాబు


## కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి 10 కోట్ల నిధుల మంజూరు



మంథని రూరల్ అక్టోబర్ 13 (ఆకాంక్ష) : మంథని నియోజకవర్గాన్ని సరస్వతి నిలయంగా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర ఐటి, పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు. సోమవారం మంథని క్యాంపు కార్యాలయంలో మంత్రి శ్రీధర్ బాబు రామగిరి, కమాన్ పూర్, ముత్తారం మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ మరియు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తొలి వారంలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం, ఉద్యోగులకు సకాలంలో వేతనాలు చెల్లించే పద్ధతిని పునరుద్ధరించడం జరిగిందని తెలిపారు. ఆరోగ్యశ్రీ వర్తించని పేద ప్రజలకు సీఎం సహాయ నిధి ద్వారా రికార్డు స్థాయిలో నిధులు మంజూరు చేస్తున్నామని చెప్పారు. పరిశ్రమల్లో అవసరమైన నైపుణ్యాలను యువతకు అందించేందుకు ఐటీఐలను ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా (ఏటీసీ) అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు తెలిపారు. కాటారంలో 35 కోట్లతో ఏటీసీ ఏర్పాటు చేసినట్లు గుర్తుచేస్తూ, మంథని పట్టణంలో 45 కోట్ల రూపాయలతో కొత్త ఏటీసీ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఏటీసీ కేంద్రంలో చదివే విద్యార్థులకు ప్రతి నెల రూ.2000 స్కాలర్‌షిప్ ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే మంథని పట్టణంలో కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి 10 కోట్ల రూపాయలు మంజూరు చేశామని, ప్రజలు వివాహాలు, సామూహిక కార్యక్రమాలకు వీటిని వినియోగించుకోవచ్చని తెలిపారు. పట్టణంలో 30 కోట్లతో అంతర్గత సీసీ రోడ్లు, అంబేద్కర్ విజ్ఞాన్ భవన్‌కు రూ.1 కోటి, మున్నూరు కాపు భవనానికి రూ.60 లక్షలు, మధుర పోచమ్మ ఆలయానికి రూ.25 లక్షలు, వినాయక మండపం, మహాలక్ష్మి దేవాలయం, చిన్నప్ప%-%పెద్దప్ప ఆలయాలకు తలా రూ.10 లక్షలు, మహిళా భవనానికి రూ.50 లక్షలు, రిటైర్డ్ ఉద్యోగుల రిక్రియేషన్ హాలుకు రూ.50 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి అవసరమైన భూమిని ఎంపిక చేసి, వెంటనే టెండర్లు పిలవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఏటీసీ కేంద్రం రాబోయే విద్యా సంవత్సరం నుంచే ప్రారంభమవుతుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మంథని విద్యా హబ్‌గా మారుతుందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సురేష్, తహసీల్దార్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు నాయకులు పాల్గొన్నారు.

# వాజేడు పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ములుగు అదనపు ఎస్. పి





ములుగు జిల్లా, వాజేడు, అక్టోబర్ 13 (ఆకాంక్ష న్యూస్) : అదనపు ఎస్.పి శ్రీ శివమ్ ఉపాధ్యాయ్ ఐపీఎస్ ఏటూరు నాగారం వార్షిక తనిఖీల్లో భాగంగా వాజేడు పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలోని సిబ్బంది హాజరు, టర్న్ అవుట్, డిసిప్లిన్, రికార్డుల నిర్వహణ, కేసుల దర్యాప్తు పురోగతి, ఆయుధాలు మరియు అమ్యూనిషన్ భద్రత, స్టేషన్ పరిశుభ్రత, ఫైల్స్ చెక్ చేయడం వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. అదనపు ఎస్.పి గారు పోలీస్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ విధుల్లో నిబద్ధత, క్రమశిక్షణ మరియు ప్రజలతో మర్యాదపూర్వక వ్యవహారం అవసరమని సూచించారు. అలాగే పోలీసుస్టేషన్ పరిధిలో నేర నియంత్రణ చర్యలు, పహారా వ్యవస్థ, గస్తీ కార్యక్రమాలు, మరియు భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా గౌరవ అదనపు ఎస్.పి గారు మావోయిస్టుల కదలికలపై సమాచారం సేకరణ, ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్ బలోపేతం, మరియు గ్రామస్థాయిలో ప్రజలతో సమన్వయం పెంచాలని పోలీస్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. తనిఖీ సమయంలో వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎం. రమేశ్ గారు, వెంకటాపురం ఎస్ఐ కే తిరుపతి గారు సబ్‌ఇన్స్పెక్టర్ వాజేడు శ్రీ జె. సతీష్ గారు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


# మంథనిలో రూ.40కోట్లతో ఏటీసీ సెంటర్ ఏర్పాటు

## - మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

## - పుట్టపాకలో శ్రీపాద స్మారక బస్ షెల్టర్ ను ప్రారంభించిన మంత్రి



మంథనిరూరల్, అక్టోబర్ 13(ఆకాంక్ష) :గ్రామీణ ప్రాంత యువతకు ఉపాధి కల్పించేందుకు మంథనిలో అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ ను 40 కోట్లతో ఏర్పాటు చేయబోతున్నామని ఐటి, పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం సాయంత్రం మంథని మండలం పుట్టపాక గ్రామంలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్- రమాదేవి దంపతులు తమ సొంత నిధులతో నిర్మాణం చేసిన స్వర్గీయ మాజీ స్పీకర్ శ్రీపాదరావు స్మారక బస్ షెల్టర్ ను ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ...అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ తో నిరుద్యోగ యువతకు ఉపాధి దొరుకుతుందని అన్నారు. ఇందులో చదువుకునే విద్యార్థులకు వారి కుటుంబం పై భారం పడకుండా రూ .2వేల స్టైఫండ్ ఇస్తామన్నారు. గ్రామీణ యువతకు ఉపాధి కల్పించేందుకు ఎంతోమంది పారిశ్రామికవేత్తలతో మాట్లాడి ముందుకు సాగుతున్నమన్నారు పుట్టపాక గ్రామంలో గల్లి గల్లి కి సిమెంట్ రోడ్లు, చేతి పంపులు, నల్లాలు గతం లోనే కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పుట్టపాక నుంచి మహబూబ్ పల్లి బీటీ రోడ్డు వేయడం జరిగిందన్నారు. పుట్టపాకలో బస్సు షెల్టర్ ను ప్రారంభించడానికి వచ్చిన మంత్రి శ్రీధర్ బాబుకు ఈ ప్రాంత ప్రజలు నీరాజనం పలికారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కుడుదుల వెంకన్న, టీజీఈఆర్సి సలహాదారు శశిభూషణ్ కాచే,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్, మాజీ ఏఎంసీ చైర్మన్ ఆజీ%శీ%ఖాన్, మాజీ ఎంపీపీ కొండ శంకర్, సింగిల్ విండో డైరెక్టర్లు కొత్త శ్రీనివాస్, పెద్దిరాజు ప్రభాకర్, రావిక%శీ%టి సతీష్ కుమార్, వీరితోపాటు. కమాన్ పూర్ ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు,నాయకులు పేరవేన లింగయ్య, శ్రీరాంబట్ల శ్రీనివాస్, శ్రీపతి బానయ్య, జనగామ నర్సింగరావు, సేగ్గం రాజేష్, వోడ్నాల శ్రీనివాస్, సాధుల శ్రీకాంత్, చాట్లపల్లి సంతోష్, ఎడ్ల శ్రావణ్, కన్నూరి సుదర్శన్, సవాయి గణేష్ అయిలి శ్రీనివాస్, హుసేన్ భీ, ఆరేల్లి కిరణ్ గౌడ్, రేపాక శ్రీకాంత్, ఆర్డీవో సురేష్ ఎమ్మార్వో, ఆర్టీసీ డిఎం, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో బీసీ నాయకులు మధ్య గలాట

హైదరాబాద్, అక్టోబర్ 13 (ఆకాంక్ష న్యూస్) : 18 జరిగే బందుకు మద్దతు ఇవ్వాలని సమావేశానికి వచ్చాయి దాసు సురేష్. ఈనెల 18న బంద్ కు మద్దతును కోరుతూనే సోమాజిగూడ ప్రెస్ క్లబ్ కు విచ్చేసామని బీసీ జేఏసీ కో చైర్మన్ దాసు సురేష్ వెల్లడించారు. పలు సంస్థల ఆలోచన విధానంలో భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ బీసీలకు రాజ్యాధికారం దక్కాలనే ఏకైక లక్ష్యంతోనే బీసీ జేఏసీతో జతకట్టామన్నారు. బీసీలు విడి పడితే బీసీ వర్గాల పట్ల శత్రువులు బలపడతారనే ఇతర బీసీ నాయకులకు నచ్చజెప్పడానికి సోమాజిగూడ కు విచ్చేసామన్నారు. బీసీ నాయకులు విశాల దృక్పథంతోనే కలిసి పనిచేస్తేనే బీసీలు ఉమ్మడి లక్ష్యమైన బీసీ రాజ్యాధికారం సాధ్యమవుతుంది అని ఈ దిశగా ఆలోచనలు చేపట్టి బీసీ జేఏసీతో కలిసి రావాలని చిరంజీవిలు, జస్టిస్ ఈశ్వరయ్య మరియు బాలరాజు గౌడ్, తదితరులను కోరారు. 18న జరిగే రాష్ట్రవ్యాప్త బందుకు మద్దతు ఇవ్వాలని ఏవైనా అభిప్రాయ బేధాలు ఉంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలని చిరంజీవులను కోరారు.

# తెలంగాణ రైల్వే జెఎసి కమిటీ తరుపున ప్రగాఢ సానుభూతిని





హనంకొండ, కాజిపేట,అక్టోబర్ 13 (ఆకాంక్ష న్యూస్): గత ఎనిమిదిరోజుల క్రితం నర్సంపేట్ శాసనసభ్యులు గౌ,, శ్రీ దొంతి మాధవరెడ్డి అన్న గారి మాతృమూర్తి శ్రీమతి దొంతి కాంతమ్మ గారు స్వర్గస్తులయ్యారు కనుక నేడు తెలంగాణ రైల్వేఆధ్వర్యంలో... హన్మకొండ - సరక్యూట్ హౌస్ రోడ్ లో గల శ్రీ దొంతి మాధవరెడ్డి గారి స్వగృహం నందు వారి తల్లిగారి చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులు అర్పించి వారి అకాలమరణం పట్ల వారి కుటుంబానికి తెలంగాణ రైల్వే కమిటీ తరుపున ప్రగాఢ సానుభూతిని తెలియచేయండి జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైల్వే కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్, చైర్మన్ : కోంద్ర నర్సింగరావు, వైస్ చైర్మన్లు అనుమాల శ్రీనివాస్, రమేష్, లక్ష్మీనారాయణ, కో, కన్వీనర్లు భాస్కర్, జిట్టా రాజలింగం, కాజిపేట్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ అయోధ్యపురం గ్రామ భూ నిర్వశితులు పాల్గొన్నారు.

# గర్భిణీలకు శ్రీమంతం - చిన్నారులకు అక్షరాభ్యాసం

## - పోషణ మాసం ఉత్సవాలు ప్రారంభం

## - సిడిపిఓ స్వరూప






హనంకొండ, భీమదేవరపల్లి, అక్టోబర్ 13 (ఆకాంక్ష న్యూస్) : పోషణ అభియాన్ లో భాగంగా పోషణ మాసాన్ని పురస్కరించుకుని మండలంలోని ముల్కనూర్ అంగన్వాడీ ఒకటవ కేంద్రంలో ఉత్సవాలను సిడిపిఓ స్వరూప ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాలు గర్భిణీ స్త్రీల నుండి ప్రసవానంతరం చిన్నారుల ఆరోగ్య సంరక్షణ వరకు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. తల్లులు, శిశువులకు అవసరమైన పౌష్టికాహారాన్ని అంగన్వాడీ కేంద్రాల ద్వారా నిరంతరం అందజేస్తున్నామని అన్నారు. ఉత్సవాల్లో భాగంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించగా, చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుశీల, అంగన్వాడీ టీచర్లు రాధిక, రజిత, లలిత, అన్నపూర్ణ, సరోజన, శోభా, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ మోసపురిత విధానాల వలన బీసీలకు తీవ్ర అన్యాయం

## - సమగ్ర బిసి కులగణన ఆధారాలతో సుప్రీంకోర్టులో జీవో అమలు బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

## - జనగామ బీజేపీ జిల్లా కార్యదర్శి- దుంపల సంపత్



జనగామ జిల్లా/ పాలకుర్తి అక్టోబర్, 13(ఆకాంక్ష న్యూస్) : తెలంగాణ రాష్ట్ర ఎలక్షన్లో కాంగ్రెస్ మేనిపెస్టో లో కామారెడ్డి సభలో బీసీ లకు 42% శాతం డిక్లరేషన్ ప్రకటించి, 2 సంవత్సరాల కాలంగా కలపయన చేస్తున్నా సందర్భన్ని భారతీయ జనతా పార్టీ ఖండిస్తూ రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో అనేక ధర్నా కార్యక్రమాలకు చేసి కాంగ్రెస్ విధానాలను ఎండగడితే, బిసి లకు 42% శాతం అమలు చేస్తూ జీవో,9 ద్వారా ప్రభుత్వం గెజిట్ విడుదల చేయడం జరిగింది. ఆర్థిక, ఉద్యోగ,విద్య రంగాల్లో వెనకబడ్డ బీసీలకు రిజర్వేషన్లు పెంచిన ప్రతిసారి వ్యతిరేకులకు అవకాశం కల్పిస్తూ కోర్టు ద్వారా అడ్డుకోవడం జరుగుతుందని ఇలా చట్టబద్ధతలేని జీవోలు విడుదల చేసి బీసీలను మభ్యపెట్టి ఎలక్షన్లో ఓట్లు పొందలని కుట్ర పురితమైన ఆలోచనతో మోస పూరిత విధానాలు కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తుంది. ఇప్పటికైనా బీసీలకు 42% శాతం రిజర్వేషన్ అమలు చేసి చట్టబద్ధత కల్పించి ఎన్నికలు నిర్వహించలని అన్నారు. సమగ్ర బీసీ కులగణన సర్వే ఆధారాలతో సుప్రీం కోర్ట్ లో నిరూపించి జనాభా దమషా ప్రకారం గా 42% శాతం రిజర్వేషన్లు అమలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలపై విజ్ఞత చాటుకోవాలని అన్నారు,లేకుంటే స్థానిక ఎలక్షన్లో కాంగ్రెస్ ప్రభుత్వనికి బీసీ సామాజిక వర్గాలు తగిన బుద్ది చెప్తారని సందర్భంగా డిమాండ్ చేశారు.

# జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

## - మల్లు లక్ష్మి రాష్ట్ర కార్యదర్శి





సంగెం మండలం, అక్టోబరు13,(ఆకాంక్ష న్యూస్): సనాతనం పేరిట మహిళాభ్యుదయాన్ని వెనక్కి నెట్టే విధానాలను మహిళలు తిప్పి కొట్టాలని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. సోమవారము ఉర్సు గుట్ట రామ సురేందర్ భవన్లో ఐద్వా జిల్లా వర్క్ షాప్ ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు టీ భవాని అధ్యక్షత అధ్యక్షతన జరిగింది. ఈ జిల్లా వర్క్ షాప్ కు ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి హాజరై మాట్లాడుతూ. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సనాతన సాంప్రదాయం పేరిట మహిళా అభ్యుదయాన్ని అణచివేయాలని చూస్తుందని, సనాతన సంప్రదాయం అంటే నాటి మహిళలు భర్త చనిపోతే భర్తతోపాటు స్థితిలో భార్యను కూడా తగలబెట్టేవారు. ఆ సాంప్రదాయాన్ని, సంస్కృతి, మహిళల పట్ల దుర్మార్గమైందని, రాజా రామ్మోహన్ రాయ్, కందుకూరి వీరేశలింగం పంతులు, గురజాడ అప్పారావు లాంటివాళ్ళు, పోరాడారని, నేడు అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం పోరాటపటిమని మహిళల్లో పెంచిందన్నారు. సనాతన సాంప్రదాయం అంటే సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సిజెఐ గువాయ్ పైన ఆర్ఎస్ఎస్ అడ్వకేట్ షూ విసరడమేనా.. అని ప్రశ్నించారు. రాబోయే కాలంలో మహిళాభ్యుదయాలని అణచివేసే మనువాదం పై పెద్ద ఎత్తున పోరాడాలన్నారు. జనవరిలో హైదరాబాదులో జరిగే జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని, ప్రజల దగ్గరికి వెళ్లి వారి సహాయ సహకారాలను, కూరలన్నారు. ప్రజలు హార్దిక అండదండలను ఐదువకు అందించి జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ వర్క్ షాప్ లో, జిల్లా ప్రధాన కార్యదర్శి, నలిగంటి రత్నమాల, మాట్లాడుతూ, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మహిళా హక్కులను ప్రజాస్వామ్య హక్కులను,కాలరాస్తుందని ,ప్రశ్నించిన వారి పై నిర్బంధం తెస్తుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, ఇచ్చినారు గ్యారెంటీలను అమలు చేయడంలో చిత్తశుద్ధి ప్రదర్శించాలన్నారు. ఈ వర్క్ షాప్ లో ఐద్వా జిల్లాకమిటీ సభ్యులు , బి దివ్య, ఖాన్ పెల్లి అనిత, రమ్య లక్ష్మి, పర్వీన్, సుమలత, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# ఇండియాలో అతిచల్లని చలికాలం మళ్లీ రాబోతోందా.. గత 6 ఏళ్లలో ఇలా ఐదోసారి..





ఢిల్లీ, అక్టోబర్ 13 (ఆకాంక్ష న్యూస్): ఎన్‌సిఆర్‌తో సహా చాల ప్రాంతాలలో బలమైన గాలులు, వర్షాలు కురిసాయి. జమ్మూ & కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో ప్రస్తుత హిమపాతం ఉత్తర భారతదేశంలో రాబోయే శీతాకాలం తీవ్రతను సూచిస్తుంది. వాయువ్య దిశ నుంచి వీచే చలి గాలులు ఢిల్లీలో ఉష్ణోగ్రతలను 20సికంటే తక్కువగా ఉంచడంతో, ఇది మరింత కఠినమైన శీతాకాలానికి నాంది కావచ్చని వాతావరణ శాస్త్రవేత్తలు హెచ్చరించారు. శీతల పరిస్థితులకు కారణమయ్యే లా నినా తిరిగి రావడంతో ఈ సీజన్ మరింత తీవ్రమవుతుందని నిపుణులు సూచిస్తున్నారు. భారత వాతావరణ శాఖ ప్రకారం, 2025 చివరి నాటికి లా నినా అభివృద్ధి చెందే అవకాశం 71% ఉందని, దీని వల్ల సాధారణ కంటే తక్కువ ఉష్ణోగ్రతలు, భారీ హిమపాతం/మంచు, భారతదేశం అంతటా ఎక్కువగా చలిగాలులు సంభవించవచ్చు అంచనా వేసింది. ఈ సహజ వాతావరణ మార్పు గత ఆరు సంవత్సరాలలో ఏర్పడడం ఐదోసారి.అయితే ఈ 'లా నినా' బలంగా, ఎక్కువ కాలం కొనసాగదని నిపుణులు అంటున్నారు. యుఎస్ నేషనల్ ఓషియానిక్ అండ్ అట్మాస్ఫియరిక్ అడ్మినిస్ట్రేషన్ గురువారం సెప్టెంబర్ 2025లో లా నినా పరిస్థితులు మొదలయ్యాయి... అలాగే లా నినా డిసెంబర్ 2025 నుండి ఫిబ్రవరి 2026 వరకు ఉండే అవకాశం ఉందని తెలిపింది. లా నినా అంటే ఏమిటి: 'లా నినా' అనేది ఒక రకమైన వాతావరణ మార్పు. దీనిని 'ఎల్ నినో సదరన్ ఆసిలేషన్' అని పిలుస్తారు. దీనిలో సెంట్రల్ & ఈస్టర్న్ పసిఫిక్ మహాసముద్రంలోని నీటి ఉష్ణోగ్రతలు మారుతాయి, దానితో పాటు వాతావరణంలో కూడా మార్పులు వస్తాయి. ఈ ప్రపంచ వాతావరణాన్ని ప్రభావితం చేస్తుంది. ఈ మూడు రకాలుగా ఉంటుంది, వెచ్చగా , చల్లగా, మామూలుగా . ఇవి రెండు నుండి ఏడేళ్లలో మళ్లీ మళ్లీ వస్తుంటాయి. మామూలు సమయంలో, పసిఫిక్ మహాసముద్రం తూర్పు వైపు (దక్షిణ అమెరికా దగ్గర) పడమర వైపు (ఫిలిప్పీన్స్ %డ% ఇండోనేషియా దగ్గర) కంటే చల్లగా ఉంటుంది. సాధారణంగా గాలులు భూమధ్యరేఖ వెంబడి పశ్చిమ దిశగా వీస్తాయి, వెచ్చని నీటిని ఆసియా వైపు నెట్టివేసి, దక్షిణ అమెరికా సమీపంలో చల్లగా ఉండే నీటిని పైకి లేపుతాయి.లా నినా సమయంలో ఈ గాలులు బలంగా పెరుగుతాయి, తూర్పు పసిఫిక్‌లో మరింత వెచ్చని నీటిని పశ్చిమానికి నెట్టివేసి చల్లటి నీటిని పైకి లాగుతాయి. దింతో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు సగటు కంటే కనీసం 0.5ళీ%జ% తగ్గుతాయి. ఎల్ నినో' సమయంలో గాలులు బలహీనపడతాయి, దాంతో వెచ్చని నీరు దక్షిణ అమెరికా తీరం నుండి ఎక్కువగా మారదు. దింతో తూర్పు పసిఫిక్ సాధారణంగా కంటే వేడిగా మారుతుంది. 'లా నినా' సమయంలో దీనికి పూర్తిగా వ్యతిరేకంగా జరుగుతుంది. గాలులు మరింత బలంగా వీస్తాయి, పశ్చిమ పసిఫిక్‌కు ఎక్కువ నీటిని నెట్టివేస్తాయి. భారతదేశంలో 'ఎల్ నినో' వస్తే వర్షాలు తగ్గుతాయి, ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. భారతదేశంపై లా నినా ప్రభావం : ఈ 'లా నినా' కారణంగా భారతదేశంలోని చాల ప్రాంతాలలో ముఖ్యంగా ఉత్తర ప్రాంతంలో చలికాలం మరింత చల్లగా ఉండవచ్చని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల కొండ ప్రాంతాలలో చలిగాలులు, మంచు కురిసే అవకాశం పెరుగుతుంది. అయితే, 'లా నినా' వచ్చింది అంటే కచ్చితంగా చలికాలం చాలా చల్లగా ఉంటుందని చెప్పలేం. ఎందుకంటే 'గ్లోబల్ వార్మింగ్' (భూమి వేడెక్కడం) కారణంగా ఈ సహజంగా చల్లబరిచే ప్రభావం తగ్గే అవకాశం ఉంది. ఉదాహరణకు 'లా నినా' మళ్లీ వచ్చినా ప్రపంచ సగటు ఉష్ణోగ్రతలు మామూలు కంటే ఎక్కువగానే ఉంటాయని ప్రపంచ వాతావరణ సంస్థ గత నెలలో చెప్పింది. ప్రకారం సాధారణంగా 'లా నినా' అనేది 'ఎల్ నినో'కు వ్యతిరేక వాతావరణ ప్రభావాలను తీసుకొస్తుంది, ముఖ్యంగా ఉష్ణమండల ప్రాంతాలలో. అయితే 'లా నినా' 'ఎల్ నినో' వంటి సహజంగా జరిగే సంఘటనలు అన్నీ మానవులు కలిగించే వాతావరణ మార్పుల (గ్లోబల్ వార్మింగ్) మధ్య జరుగుతున్నాయి. ఈ వాతావరణ మార్పులు ప్రపంచ ఉష్ణోగ్రతలను పెంచుతున్నాయి, తీవ్రమైన వాతావరణాన్ని మరింత తీవ్రతరం చేస్తున్నాయి ఇంకా వర్షపాతం, ఉష్ణోగ్రతల పద్ధతులను ప్రభావితం చేస్తున్నాయి.

# నల్గొండ జిల్లా..ఎమ్మెల్యే బ్రేకింగ్

## - నా రూటే సఫరేటు ..?.

## - మునుగోడు నియోజకవర్గంలో లిక్కర్ వ్యాపారులకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి షాక్


మునుగోడు నియోజకవర్గంలో వైన్ షాప్ టెండర్స్ వేసే వారికి గమనిక...

- వైన్ షాప్‌లు ఊరి బయట మాత్రమే ఉండాలి. వైన్ షాప్‌కు అనుబంధంగా సిట్టింగ్ నడపకూడదు.
- బెల్ట్ షాపులకు మద్యం అమ్మవద్దు. వైన్ షాప్‌లు దక్కించుకున్న ఓనర్స్ సిండికేట్ కాకూడదు.
- ప్రతి రోజు సాయంత్రం 4 గం॥ల నుండి రాత్రి 9 గం॥ల వరకు మాత్రమే మద్యం అమ్మాలి.
- షరతులు పాటించని వారు టెండర్స్ వేయవద్దని తదుపరి నష్టపోకూడదని మనవి.

ప్రజల జీవన ప్రమాణాలు పెంచడం, బెల్టు షాప్‌ల నిర్మూలన, మహిళల సాధికారతే మా ఉద్దేశం.

ఎవరిని ఇబ్బంది పెట్టాలని కాదు. నియోజకవర్గ ప్రజలు, యువత మద్యం మత్తును వదిలి ఆర్థికంగా ఎదగాలన్నదే నా కోరిక.

- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



నల్గొండ,మునుగోడు,అక్టోబర్ 13(ఆకాంక్ష న్యూస్): లిక్కర్ వ్యాపారులకు సవాల్ గా మారిన రాజ్ గోపాల్ రెడ్డి నయా రూల్స్. మునుగోడు సెగ్మెంట్ లో మద్యం టెండర్లకు ఈసారి కొత్త రూల్స్ తెచ్చిన రాజ్ గోపాల్ రెడ్డి. ప్రభుత్వ నిబంధనలు తన నియోజకవర్గంలో పాటించవద్దంటూ లిక్కర్ వ్యాపారులకు,అధికారులకు హెచ్చరిక. రాజన్న రూల్స్ మాత్రమే పాటించాలనే నిబంధన. రాజ్ గోపాల్ రెడ్డి నయా టెండర్ రూల్స్ ఇవే ?? వైన్ షాప్స్ నిర్వాహకులు ప్రతి రోజు సాయంత్రం 4 గం.ల నుండి రాత్రి 8 గం.ల వరకు మాత్రమే మద్యం అమ్మాలి. మండలానికి చెందిన స్థానికులు మాత్రమే టెండర్లు వేయాలి... ఇతర మండలానికి చెందిన వాళ్ళు అనర్హులు. వైన్ షాప్ లు ఊరి బయట మాత్రమే ఏర్పాటు చేయాలి,ఇళ్ల మధ్యలో విరుద్ధం. వైన్ షాప్ కు అనుబంధం గా (సిట్టింగ్) పర్మిట్ రూమ్ ఉండవద్దు. ముఖ్యంగా బెల్ట్ షాపులకు మద్యం అమ్మవద్దు. లాటరీ విధానంలో వైన్స్ షాప్ లు దక్కించుకున్న ఓనర్స్ సిండికేట్ కాకూడదు. మునుగోడు రూల్స్ రాష్ట్ర ప్రభుత్వ ఎక్సైజ్ పాలసీ తో సంబంధం లేదు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచడం, బెల్టు షాప్ ల నిర్మూలన, మహిళల సాధికారతే మా ఉద్దేశం. ఈ రూల్స్ పాటించని వారు టెండర్లు వేయవద్దు,నిబంధనలు అతిక్రమించి ఇబ్బందులు పడవద్దు.

# అన్నారం పెద్ద చెరువు తూమును పరిశీలించి చెరువు పరిరక్షణకు ఆదేశించిన ఎమ్మెల్యే నాగరాజు

## - చెరువుకు సంబంధించిన భూములను ఎవరైనా అక్రమంగా ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించిన ఎమ్మెల్యే నాగరాజు





వరంగల్ / పర్వతగిరి / అక్టోబర్ 13(ఆకాంక్ష న్యూస్): పర్వతగిరి మండలం అన్నారం (దర్గా)గ్రామ పరిధిలోని పెద్ద చెరువు నిన్న కురిసిన అకాల వర్షాల కారణంగా చెరువులో నీటి మట్టం పెరిగి తూము పూర్తిగా మునుకుపోయి, వెనుక ఉన్న పంట పొలాలకు నీరు మునుగు తున్న విషయం తెలుసుకున్న గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు మరియు వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కేఆర్ దిలీప్ రాజ్ గారు నేడు క్షేత్ర స్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన నీటి పారుదల శాఖ అధికారులతో మాట్లాడి తూమును వెంటనే రిపేర్ చేయించి, చెరువుకు సంబంధించిన భూములను ఎవరైనా అక్రమంగా ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెరువును పరిరక్షించడం ప్రజలందరి బాధ్యత అని ఎమ్మెల్యే నాగరాజు గారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయుడికి వ్యాక్ ఫౌండేషన్ చేయూత

## - గుండె చికిత్స చేసుకున్న పాత్రికేయుడికి ఆర్థిక సహాయం అందజేసిన....డాక్టర్ వన్నాల వెంకట రమణ ...



వరంగల్ (ఆకాంక్ష న్యూస్):అక్టోబర్ 13 : ఇటీవల గుండె చికిత్స చేయించుకున్న పాత్రికేయుడికి వ్యాక్ ఫౌండేషన్ ద్వారా వ్యాక్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ ఆర్థిక సహాయం అందజేశారు .వరంగల్ నగరంలోని 39 వ డివిజన్ కు చెందిన సాక్షి పత్రిక విలేకర్ బుసరపు వెంకటేశ్వర్లు గత 3 నెలల క్రితం గుండె చికిత్స (స్టంట్) చేయించుకున్నారు. విషయం తెలుసుకున్న వ్యాక్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ వ్యాక్ ఫౌండేషన్ ద్వారా రూ.12 వేలు చెక్కును పాత్రికేయుడికి అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ వన్నాల వెంకటరమణ మాట్లాడుతూ నా సోదరుడు డాక్టర్ వన్నాల అరవింద్ కుమార్ స్థాపించిన వ్యాక్ సమైక్య ఫౌండేషన్ ద్వారా గత 16 సంవత్సరాల నుండి పేదల కు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.అదేవిధంగా వర్ధన్నపేట నియోజకవర్గం లోని పలు గ్రామాలలో సుమారు 600 కుటుంబాలకు నెలకు 10 కిలోల ఉచిత బియ్యం అందించడం తో పాటు ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, వారి కంటి చూపు కొరకు ఆపరేషన్లు చేయించడం జరుగుతుందన్నారు.

తల్లిదండ్రులను కోల్పోయిన అనాథ పిల్లలు, పేద పిల్లల చదువుల కొరకు ఆర్థిక సహాయం, ప్రభుత్వ పాఠశాలలో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ,అనారోగ్యం తో ఉన్న పేదవారికి వారి చికిత్స కొరకు ఆర్థిక సహాయం చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖిల వరంగల్ మండల అధ్యక్షులు తాళ్లపల్లి అర్జున్ , కాశిబుగ్గ మండల అధ్యక్షులు అపురూప సాయి, బీజేపీ నాయకులు అంకాల జనార్ధన్ , ఇరుముల అరుణ్, దోమల భవాని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక క్వారీ నిర్వాహకుల అధీనంలో 163 వ నేషనల్ హైవే

### - హైవేనే పార్కింగ్ అడ్డాగా మార్చడంతో రోడ్లు భారీ గా గుంతలు మరియు రేగిమాకు బ్రిడ్జి డ్యామేజ్..

### - చూచి చూడనట్లు వ్యవరిస్తున్న ఎన్ ఎచ్ ఇంజనీర్లు,అధికారులు...





ములుగు జిల్లా,వాజేడు ,అక్టోబర్ 13 (ఆకాంక్ష న్యూస్):163 వ జాతీయ రహదారినీ టేకులగూడెం ఇసుక క్వారీ రేజింగ్ కాంట్రాక్టర్ లు లారీల నిలుపుదల చేయు పార్కింగ్ స్థలంగా ధర్జా నిలుపుదల చేస్తున్నారు.క్వారీల నిబంధనల ప్రకారం ఇసుక క్వారీలో లోడింగ్ కొరకు వచ్చు లారీలను ఎన్నిరోజులైన లోడింగ్ చేయు వరకు నిలుపుదల చేయుటకు పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయాలి.లారీలను నేషనల్ హైహే నిబంధనలకు విరుద్ధంగా క్వారీ నిర్వహకులు హైవే పైన ఇసుకను డంపింగ్ చేసి, లోడింగ్ చేస్తూ, లోడింగ్ కు వచ్చిన లారీలను ప్రతిరోజు జాతీయ రహదారిపైన నిలుపుదల చేస్తున్నారు.లారీ డ్రైవర్లు మద్యం మత్తులో లారీనీ వేగంగా నేషనల్ హైహే పై పార్కింగ్ కు తీసుకెళ్తుండడంతో రేగిమాకు బ్రిడ్జి కి తగలడంతో సైడ్ నిర్మించిన దిమ్మ పగిలిపోయింది. టేకులగూడెం ఇసుక క్వారీ రేజింగ్ కాంట్రాక్టర్లు జాతీయ రహదారినీ ధ్వంసం చేస్తున్న జాతీయ రహదారి ఇంజనిర్లు, అధికారులు చూచిడనట్లు వ్యవరిస్తున్నారు.జాతీయ రహదారినీ పరిరక్షించాల్సిన అధికారులు, ఇంజనీర్లు టేకులగూడెం క్వారీ దగ్గర జాతీయ రహదారిపై భారీ గుంతలు,పగుళ్ళు, రేగిమాకు బ్రిడ్జి డ్యామేజ్ అయినా చూచిచుడనట్లు ఉండడం వెనుక ఆంతర్యం ఏంటని వాజేడు మండల ప్రజలు చర్చించుకుటున్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్





గుంటూరు, (ఆకాంక్ష న్యూస్): అక్టోబర్ 13 : ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పరిశీలించారు. సోమవారం మంగళగిరి మండలం కాజా గ్రామంలో రైతు సేవా కేంద్రంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవతో కలసి పరిశీలించారు. ధాన్యం కొనుగోలు దశలు, సిబ్బంది చేపట్టాల్సిన అంశాలు, పరికరాల పనితీరు, రైతులకు చేసే సూచనలు, బస్తాలు ఏర్పాటు, రవాణా ఛార్జీల చెల్లింపు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. వాటిపై సిబ్బందికి గల అవగాహనను పరిశీలించారు. సమీపంలో ఉన్న వేయింగ్ బ్రిడ్జిని స్వయంగా తనిఖీ చేసి లెక్కింపు విధానాన్ని పరిశీలించారు. అన్నదాతకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు ఉండాలని పౌర సరఫరాల సంస్థ, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఏ రైతు వద్ద ఎంత ధాన్యము వస్తుందో ముందే పరిశీలించి, దానికి కావలసిన గోనె సంచులు ముందే ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో గ్రామ వ్యవసాయ అధికారులు, నాణ్యత ప్రమాణాలను పరిశీలించేందుకు నియమించిన సాంకేతిక సిబ్బంది, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, హెల్పర్లు ధాన్యం విక్రయించడానికి వచ్చే రైతులకు ఇబ్బందులు సృష్టించరాదని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో వి.ఏ.ఏ. లు జాగ్రత్త వహించాలని, రైతులకు ఎంతోహౌహౌఓర్పుగా సమాధానం చెప్పాలని వారినిహౌహౌఆదేశించారు. ఈ ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో ప్రతి మండలంలో మండలస్థాయి అధికారులుహౌహౌపర్యవేక్షణ చేయాలని, దానికి తగిన ఏర్పాట్లు చేయాలనీ సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేశారు. రైతులు వారి ధాన్యాన్ని దళారుల ద్వారా అమ్మి మోసపోకుండా తగిన ఏర్పాట్లు జిల్లా వ్యాప్తంగా చేయాలని, అలా కాని పక్షంలో ఆయా సిబ్బంది మీదహౌహౌకఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ప్రతి అధికారి భాధ్యత వహించాలని, ఏ ఒక్క రైతుకూడా ఎటువంటి ఇబ్బంది పడకూడదని తెలిపారు. ధాన్యం కొనుగోలులో వేర్వేరు స్థాయిలో భాగస్వాములు కానున్న వ్యవసాయ, రెవెన్యూ, రోడ్డు రవాణా, లీగల్ మెట్రాలజీ, వివిధ శాఖల వారందరూ పరస్పర సహకారంతో వ్యవహరించి ఈ ప్రక్రియను విజయవంతం చేయవలసిందిగా సూచించారు. పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ కె. తులసి మాట్లాడుతూ ధాన్యం సేకరణలో చేపట్టే అంశాలను క్షుణ్ణంగా వివరించారు. ఖరీఫ్ 2025 - 26 సంవత్సరంలో గ్రేడ్ -ఏ రకానికి క్వింటాలుకు రూ. 2,389/-, సాధారణ రకానికి క్వింటాలుకు రూ. 2,369/-హౌహౌప్రభుత్వం మద్దతు ధర ప్రకటించిందన్నారు. జిల్లాలో మొత్తం 177 రైతు సేవ కేంద్రాలను 45 క్లస్టర్ పాయింట్లుగా ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ధాన్యం కొనుగోలుకు అవసరమైన గోనె సంచులు, కల్లాల వద్ద ధాన్యం వాహనాల్లోకి ఎక్కించటానికి అయ్యే హమాలి ఖర్చు, మిల్ పాయింటుకు చేర్చడానికి రవాణా ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందని, ఒకవేళ రైతులు సొంతంగా ఈ ఖర్చులు పెడితే ధాన్యం ఖరీదుతో పాటు వారి అకౌంట్లో 21 రోజులలోపు జమ చేయడం జరుగుతుందన్నారు. ధాన్యం రవాణాకు జి.పి.ఎస్ అమర్చిన వాహనాలలో మాత్రమే చేయటం ద్వారా మిల్లు పాయింట్ కు చేరే వరకు పర్యవేక్షించడం జరుగుతుందని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యము, రైతు సేవకేంద్రం నుండి మిల్ పాయింట్ కు చేరిన తదువాత, అక్కడ మిల్లు యజమానులు రైతు సేవకేంద్రంలో సాంకేతిక సిబ్బందితో ధృవీకరించిన నాణ్యత ప్రమాణాల పరంగా అభ్యంతరాలను లేవనెత్తకుండా ఒకే విధమైన పరికరాలు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఇందుకు కస్టోడియన్ అధికారిని నియమించడం జరుగుతుందని అన్నారు. క్లస్టర్ చేసిన ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద గుంటూరు జిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ (%+ణజమీా%)చే నియమించిన సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఎటువంటి సమస్యలు ఎదురైన, కంట్రోల్ రూమ్ నంబర్ 9491392717 ను సంప్రదించి సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ అధికారి, తహసిల్దార్, రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు చేరువవుతూ, పోలీస్ శాఖపై నమ్మకాన్ని పెంపొందించే లక్ష్యంతో "మీకోసం" కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రకాశం జిల్లా పోలీసులు

ఒంగోలు :అక్టోబర్ 13 : ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలనే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ వి.హర్షవర్ధన్ రాజు ఐపియస్.,గారి ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె. నాగేశ్వరరావు మరియు పోలీస్ అధికారులు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో "మీకోసం" నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను పోలీస్ అధికారులకు ప్రత్యక్షంగా వివరించారు. ప్రతి ఫిర్యాదుదారుతో అధికారులు ముఖాముఖీగా మాట్లాడి వారి సమస్యల సవివరాలను తెలుసుకున్నారు. అందిన ప్రతి పిర్యాదుపై చట్ట ప్రకారం విచారణ జరిపి, తక్షణ పరిష్కారం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని బాధితులకు అధికారులు భరోసా ఇచ్చారు. పోలీస్ అధికారులు అందిన ప్రతి ఫిర్యాదును సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు తెలియజేసి, త్వరితగతిన చట్ట ప్రకారం విచారణ జరిపి భాదితులకు న్యాయం అందించేలా చూడాలన్నారు. ప్రజలకు భరోసానిచ్చే వ్యవస్థగా, న్యాయం అందించే నిబద్ధతతో పోలీసులు వ్యవహరిస్తున్నారని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా భూ వివాదాలు, కుటుంబ కలహాలు, ఉద్యోగ మోసాలు, ఆర్థిక మోసాలు, చీటింగ్ కేసులు, మరియు ఇతర సామాజిక సమస్యలపై ప్రజలు ఫిర్యాదులు చేశారు.

# ఏడేళ్ల తర్వాత ప్రభుత్వ పాఠశాలలకు కొత్త ఉపాధ్యాయులు వచ్చారు

### - పలు ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లిన ఎమ్మెల్యే దగ్గుపాటి

### - నూతన ఉపాధ్యాయులకు ఆల్ ది బెస్ట్ చెప్పిన ఎమ్మెల్యే

### - విధి నిర్వహణలో బాధ్యతగా ఉండాలని సూచించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

### - వైసిపి ప్రభుత్వం ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ కూడా లేదన్న దగ్గుపాటి





అనంతపురం,(ఆకాంక్ష న్యూస్): అక్టోబర్ 13 : రాష్ట్రంలో ఏడేళ్ల తర్వాత ప్రభుత్వ పాఠశాలలకు కొత్త ఉపాధ్యాయులు వచ్చారని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. మెగా డీఎస్సీలో ఉద్యోగాలు సాధించిన నూతన ఉపాధ్యాయులు ఇవాళ పాఠశాలలకు తొలిసారిగా వచ్చారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే దగ్గుపాటి అనంతపురం నగరంలోని పలు పాఠశాలలకు వెళ్లి నూతన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. నగరంలోని పొట్టి శ్రీరాములు ఉన్నత పాఠశాల, నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఉన్నత పాఠశాలలకు ఎమ్మెల్యే దగ్గుపాటి స్వయంగా వెళ్లారు. వారిని పలకరిస్తూ ఆల్ ది బెస్ట్ చెప్పారు. నూతన ఉపాధ్యాయులు బాధ్యతగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. నూతన యువ ఉపాధ్యాయులను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సత్కరించారు. రాష్ట్రంలో 2018 తర్వాత ఇప్పటివరకు ఒక్క డీఎస్సీ కూడా రాలేదన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో 2019 లోనే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని హామీ ఇచ్చి.. మాట తప్పారన్నారు. ఆ తర్వాత కూటమి ప్రభుత్వ అధికారంలోకి రాగానే తొలి సంతకం మెగా డీఎస్సీ పైన పెట్టారన్నారు. కేవలం ఐదు నెలల్లోని ప్రక్రియను పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కు మాత్రమే దక్కుతుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం 16,347 మంది కొత్త పాఠశాలలకు వెళ్లారన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో 57 మంది కొత్త ఉపాధ్యాయులు వచ్చారన్నారు. ప్రస్తుతం వారిలో చాలా ఆనందం కనిపిస్తోందని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని డీఎస్సీలు ఉంటాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో 10 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడింది తీసుకొచ్చారని.. 10 లక్షల ఉద్యోగాలు కూడ వస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, ఎంఈఓ వెంకటస్వామి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

### - రేషన్ దుర్వినియోగం కాకుండా వినియోగ దారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

### - పథకాలు సద్వినియోగం చేసుకోవాలని గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ వేల్పుల శింగయ్య పిలుపు



సింగరాయకొండ,(ఆకాంక్ష న్యూస్): ప్రజల సంక్షేమం అభివృద్ధి కి ఎన్ డి ఎ కూటమి ప్రభుత్వం చేపట్టి అమలు చేసే కుటుంబ గుర్తింపు స్మార్ట్ రేషన్ కార్డులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ వేల్పుల శింగయ్య వినియోగ దారులకు పిలుపు ఇచ్చారు. సోమవారం సింగరాయకొండ మండలం బింగినవపల్లి గ్రామంలో రెవెన్యూ, పౌరసరఫరాల శాఖ అధికారులు ఏర్పాటు చేసిన కుటుంబ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి బింగినపల్లి తెలుగుదేశం పార్టీ నాయకుడు సన్నెబోయిన మాలకొండయ్య పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వేల్పుల శింగయ్య ఆటలాడుతూ నిత్యావసర సరుకులు ప్రతి పేద వాడికి అందించాలని రేషన్ దుర్వినియోగం కాకుండా ప్రభుత్వం తెచ్చిన క్యూ ఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గతం లో ప్రభుత్వం రేషన్ పంపిణీ వ్యవస్థని నిర్వీర్యం చేసిందని రేషన్ బియ్యం పక్కదారి పట్టాయని అలాంటి అవకతవకలు చోటు చేసుకోకుండా పారదర్శకత కోసం స్మార్ట్ రేషన్ కార్డులను ప్రభుత్వం కల్పించిం దన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమ పర్యేక్షకుడు సన్నెబోయిన మాలకొండయ్య మాట్లాడుతూ పక్కదారి పట్టే రేషన్ బియ్యాన్ని కట్టడి చేసి అందరికీ రేషన్ అందేవిధంగా ఎన్ డి ఎ ప్రభుత్వం తెచ్చిన స్మార్ట్ రేషన్ కార్డు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు సన్నె బోయిన మాలకొండయ్య, నీటి సంఘం అధ్యక్షులు పూడి రోసిరెడ్డి, ఉపాధ్యక్షులు నూకసాని సుధాకర్, నాయకులు నూక సాని శివకోటయ్య, నూక సాని వెంకటేశ్వర్లు, నూకసాని శ్రీనివాసులు, మంచు మాలకొండయ్య ,నూకసాని రాకేష్, మాదాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం



## మన పూర్వీకుల్లా అదొక్కటి తింటే..

# ఒంట్లో యూరిక్ యాసిడ్ అంతా యామం

ప్రస్తుతం ప్రజల లైఫ్ స్టైయిల్ లో చాలామార్పులు వచ్చాయి. మారుతున్న ఆహారపు అలవాట్లు తరచుగా అనేక ఆరోగ్య సమస్యలకు కారణమవుతున్నాయి. అధిక యూరిక్ యాసిడ్ సమస్య వీటిలో ఒకటి. ఈ మధ్యకాలంలో చాలామంది యూరిక్ యాసిడ్ ప్రాబ్లమ్ తో బాధపడుతున్నారు. ఆహారం, డ్రింక్స్‌లో ఉండే ప్యూరిన్స్ అనే రసాయనాల్ని శరీరం విచ్ఛిన్నం చేసినప్పుడు యూరిక్ యాసిడ్ ఏర్పడుతుంది. బిజీ లైఫ్ స్టైల్, జంక్ ఫుడ్ ఎక్కువగా తినడం ఇవన్నీ రక్తంలో యూరిక్ యాసిడ్ స్థాయిని పెంచుతున్నాయి. శరీరంలో యూరిక్ యాసిడ్ లెవల్స్ పెరగడం వల్ల కీళ్ల నొప్పులతో పాటు అనేక వ్యాధులు రావచ్చు. యూరిక్ యాసిడ్ స్థాయి పెరిగితే తరుచుగా మూత్రవిసర్జనకు వెళ్లాల్సి వస్తుంది. అంతేకాకుండా యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ బారిన పడవచ్చు. దీంతో మూత్ర విసర్జన సమయంలో మంట వస్తుంది. నడుము కింద, పొట్ట దిగువ భాగం, గజ్జల్లో నొప్పి వస్తుంది. కాబట్టి సమయానికి యూరిస్ యాసిడ్ ని నియంత్రించడం చాలా ముఖ్యం. మెడిసిన్స్ ద్వారా మాత్రమే కూడా తీసుకునే ఆహారంలో చిన్న చిన్న మార్పులు చేయడం వల్ల కూడా పెరిగిన యూరిక్ యాసిడ్ నియంత్రించవచ్చు. యూరిస్ యాసిడ్ ని నేచురల్ గా కంట్రోల్ చేయడం ఎలా ఇది తినాలి మీరు అధిక యూరిక్ యాసిడ్ సమస్య ఉంటే గోధుమ రోటీ తినడం మానేసి దాని స్థానంలో మిల్లెట్ రోటీని తినండి. పోషకాలు అధికంగా ఉండే మిల్లెట్ రోటీ యూరిక్ యాసిడ్ ను నియంత్రించడంలో సహాయపడటమే కాకుండా అనేక ఇతర ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తుంది. అధిక యూరిక్ యాసిడ్‌ని నియంత్రించడంలో మిల్లెట్ రోటీ ఎలా ఉపయోగపడుతుందో తెలుసుకుందాం. పోషకాలు అధికంగా ఉండే మిల్లెట్ మిల్లెట్ చాలా కాలంగా ప్రజల ఆహారంలో భాగమై ఉంది. కరోనా తర్వాత నుంచి చాలామంది ఆరోగ్యంపై ఎక్కువ శ్రద్ధ పెట్టారు..ఈ క్రమంలో మిల్లెట్స్ తో చేసే ఫుడ్స్ ని తీసుకోడానికి ఆశక్తి కనబరుస్తున్నారు. అయితే దాని ప్రయోజనాల గురించి తెలియని వ్యక్తులు కూడా దాని ప్రాముఖ్యతను తక్కువగా అంచనా వేస్తారు. వాస్తవానికి మిల్లెట్స్ లో ఫైబర్, మెగ్నీషియం, ఐరన్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. దీన్ని డైట్‌లో చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. జీర్ణవ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు శరీరంలో పేరుకుపోయిన మురికిని తొలగించడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా ఇందులో ప్యూరిన్ పరిమాణం తక్కువగా ఉంటుంది, దీని కారణంగా ఇది యూరిక్ యాసిడ్‌ను నియంత్రించడంలో బాగా సహాయపడుతుంది. మిల్లెట్ మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తుంది. ఇది శరీరం నుండి యూరిక్ యాసిడ్‌ను సులభంగా తొలగించడంలో సహాయపడుతుంది. డాక్టర్లు ఏం చెబుతున్నారు. మీరు యూరిక్ యాసిడ్ సమస్యతో బాధపడుతున్నట్లయితే మీ ఆహారంలో మిల్లెట్ రోటీని ఖచ్చితంగా చేర్చుకోవాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దీన్ని రోజూ తినడం వల్ల యూరిక్ యాసిడ్ స్థాయి తగ్గుతుంది. అలాగే నీళ్లు ఎక్కువగా తాగడం, పచ్చి కూరగాయలు తినడం, వేయించిన ఆహారానికి వీలైనంత దూరంగా ఉండాలని డాక్టర్లు సూచిస్తున్నారు.

# తొక్కలో పచ్చడి ఎప్పుడైనా తిన్నారా

**సాధారణంగా వంట చేసేటప్పుడు కూరగాయల తొక్కలు తీసేసి కట్ చేసి వండుకుంటాం. అలాగే సొరకాయ వండేటప్పుడు కూడా తొక్క తీసి పడేస్తుంటాం. అయితే తోక్కే కదా అని పడేయకుండి. దాని వల్ల బోలెడు ప్రయోజనాలున్నాయి. సొరకాయ తొక్కతో సూపర్ టేస్టీ పచ్చడి చేసుకోవచ్చు. దీని తయారీకి కావాల్సిన పదార్థాలు, తయారీ విధానం ఇక్కడ చూడండి.**

సొరకాయ తొక్క పచ్చడి తయారీకి కావాల్సిన పదార్థాలు – సొరకాయ తొక్కలు –సొరకాయ మధ్యలో భాగం –జీలకర్ర –శనగపప్పు –ఆవాలు –నూనె –చింతపండు –ఇంగువ –పసుపు

–ఉప్పు –పచ్చి మిరపకాయలు –వెల్లులి టమాటోలు –కొత్తిమీర –కరివేపాకు



తొక్క పచ్చడి తయారీ విధానం –ముందుగా ఓ పాన్ లో ఆయిల్ వేడి చేసుకోవాలి. –తర్వాత శనగపప్పు వేసి ఎర్రగా వేగాక జీలకర్ర వేయాలి. –ఇప్పుడు పచ్చిమిరపకాయలు వేసి మెత్తబడిన తర్వాత టమాటా ముక్కలు, చింతపండు వేసి కొద్దిసేపు ఉడికించి ఈ మిశ్రమాన్ని మిక్సీ లో వేసి మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి. –ఇప్పుడు అదే పాన్ లో నూనె వేడి చేసి వెల్లుల్లి రెబ్బలు, సొరకాయ తొక్క, మధ్యలో ఉండే భాగం వేసి మెత్తగా మగ్గించుకోవాలి. –తర్వాత ఈ మిశ్రమాన్ని అదే మిక్సీ గిన్నెలో వేసి కొంచెం ఉప్పు వేసి కచ్చాపచ్చాగా గ్రైండ్ చేసుకోవాలి. ఇప్పుడు తాళింపు వేయాలి. ఇందుకోసం స్టౌ ఆన్ చేసి ఆయిల్ వేడి చేసి ఎండు మిరపకాయ, కరివేపాకు, జీలకర్ర, ఆవాలు, శనగపప్పు, మినపప్పు, పసుపు, ఇంగువా వేసి వేయించుకోవాలి.




–తర్వాత గ్రైండ్ చేసుకున్న పచ్చడి మిశ్రమాన్ని ఇందులో వేసి బాగా కలపాలి. చివర్లో కొత్తిమీర తరుగు వేసి కలిపి దింపేయడమే. తొక్కలో పచ్చడి రెడీ.



## జామపండుతో అదిరిపోయే రోటి పచ్చడి..

మీరు మీ ఇంట్లో ఎన్నో రకాల చట్నీలు చేసుకొని ఉంటారు. బయట హొటళ్లలో ఎన్నో రకాలైన చట్నీలను తిని ఉంటారు. కానీ మీరెప్పుడైనా జామ పండుతో చేసిన చట్నీని తిన్నారా? దాని రుచి ఎప్పుడైనా టేస్ట్ చూశారా? కానీ, జామ కాయతో చట్నీ ఏంటి అని ఆలోచిస్తున్నారా? అవును దీని రుచి అద్భుతంగా ఉంటుంది. రాజస్థాన్‌లో దీనిని ప్రత్యేకంగా చేసుకొని తింటారు. చేసుకోవడం కూడా చాలా సులభం. అసలు దీనిని ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి? అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.

రాజస్థాన్ స్టైల్ జామ చట్నీ తయారీకి కావాల్సిన పదార్థాలు లి కాశ్మీరీ మిరపకాయలు – 5 లి జీలకర్ర – 1, ఉప్పు – కొద్దిగా లి నీరు – కొద్దిగా లి కొత్తిమీర – కొద్దిగా లి జామ – 1 లి నేచురల్ షుగర్– 1/2 టేబుల్ స్పూన్

జామ చట్నీ తయారీ విధానం రాజస్థాన్ స్టైల్‌లో ఈ జామ కాయ చట్నీ చేసుకోవడం అత్యంత సులభమైన ప్రక్రియ. దీనిని తయారు చేసుకోవడానికి ముందుగా.. ఒక మిక్సీ జార్‌లో 5 నుంచి 6 కాశ్మీరీ మిరపకాయలు వేసుకోవాలి. దానితో పాటు ఒక టీస్పూన్ జీలకర్ర, రుచికి సరిపడా ఉప్పు, కొంచెం నీరు వేసుకొని, బాగా రుబ్బుకోవాలి. ఆ తరువాత దానికి కొద్దిగా కొత్తిమీర, ఒక తరిగిన జామపండు, కొన్ని దేశిమిర్చి వేసుకొని, మరోసారి బాగా గ్రైండ్ చేసుకోవాలి. జామపండు, మిర్చి మొత్తం సరిగ్గా నలిగే విధంగా మిక్సీ పట్టుకోవాలి. అంతే రాజస్థాన్ పద్ధతిలో ఎంతో రుచికరమైన జామపండు చట్నీ సిద్ధమైనట్లే. దీనిని వేడి వేడి అన్నంలో లేదా, ఇడ్లిలో కలుపుకొని తింటే అబ్బా ఆ రుచే వేరు అంతే.

# మీల్ మేకర్ ఎగ్ ఫ్రై..

**ఎగ్ తో అనేక రకాల వంటకాలను ట్రై చేసుకుంటారు. అలాగే మీల్ మేకర్ తో కూడా అనేక రకాల వంటకాలను ట్రై చేసి ఉంటారు. అయితే ఈ రెండు కలిపి వండితే ఎలా ఉంటదని ఎప్పుడైనా ఆలోచించారా? రుచి సూపర్ గా ఉంటుంది. మటన్ ని మించిన టేస్ట్ వస్తుందంటే ఆశ్చర్యపోనక్కర్లేదు. మీల్ మేకర్ ఎగ్ ఫ్రై ఇంట్లో చాలా సులభంగా తయారుచేసుకోవచ్చు. అద్భుతమైన రుచిని కలిగి ఉండే మీల్ మేకర్ ఎగ్ ఫ్రైని తయారు చేసుకోడానికి కావాల్సిన పదార్థాలు, తయారీ విధానం ఇక్కడ చూడండి.**

మీల్ మేకర్ ఎగ్ ఫ్రై తయారీకి కావాల్సిన పదార్థాలు –3 కోడిగుడ్డు –1 కప్పు మీల్ మేకర్ – కరివేపాకు –కొత్తిమీర –ఉప్పు –కారం –పసుపు –అల్లంవెల్లుల్లి పేస్ట్ –2 టమాటోలు –3 స్పూన్ల ఆయిల్ –2 ఉల్లిపాయలు –ధనియాల పొడి.

మిల్ మేకర్ ఎగ్ ఫ్రై తయారీ విధానం –ముందుగా ఓ బౌల్ లో 3 కోడిగుడ్లు కొట్టి బాగా కలపండి.

–తర్వాత స్టవ్ మీద ఒక కప్పు మీల్ మేకర్ ని ఉడికించండి. మిల్ మేకర్ నీళ్లలో వేసే ముందు అందులో కొంచెం ఉప్పు కూడా వేయండి. –మీల్ మేకర్ ఉడికిన తర్వాత స్టవ్ ఆఫ్ చేసేసి మీల్ మేకర్ ని పిండి ఓ ప్లేట్ లోకి తీసుకొని పక్కనపెట్టుకోండి. –ఇప్పుడు స్టవ్ మీద పాన్ పెట్టి ఆయిల్ వేసి ఒక స్పూన్ జీలకర్ర,ఉల్లిపాయలు,కరివేపాకు,కొంచెం పసుపు, కొద్దిగా ఉప్పు వేసి ఫ్రై చేసుకోండి. –ఉల్లిపాయలు కొంచెం మగ్గిన తర్వాత అందులో కొంచెం అల్లం వెలుల్లి పేస్ట్, కారం,తగినంత ఉప్పు వేసి అంతా బాగా మిక్స్ చేసుకోవాలి. –తర్వాత అందులో చిన్నగా కట్ చేసుకున్న రెండు టమాటో ముక్కలు వేసి కలిపి మూతపెట్టి మగ్గనివ్వండి. –టమాటో ముక్కలు మగ్గిన తర్వాత అందులో నీళ్లు పిండేసిన



మీల్ మేకర్ ముక్కలు వేసి కలిపి మూత పెట్టి మగ్గించుకోవాలి. –పగటకొట్టి పక్కన ఉంచుకున్న కోడిగుడ్ల మిశ్రమాన్ని ఇందులో వేసి మంటను లో ఫ్లేమ్ లో ఉంచి కలుపుతూ ఫ్రై చేసుకోవాలి. –తర్వాత కొంచెం ధనియాల పొడి చల్లుకొని రెండు నిమిషాలు ఫ్రై చేసుకొని కొంచెం కొత్తిమీర చల్లుకొని స్టవ్ ఆఫ్ చేసేయండి. అంతే మీల్ మేకర్ ఎగ్ ఫ్రై రెడీ.

# అరటిపండుతో టీ..



బనానా టీ వల్ల కలిగే ప్రయోజనాలు చాలా మంది ఒత్తిడి తగ్గడానికి, నిద్ర బాగా పట్టడానికి బనానా టీ తాగుతుంటారు. అయితే ఫలితం మాత్రం చాలా తక్కువగా వస్తుంది. అలాంటి వ్యక్తులు బనానా టీ తాగడం వల్ల మంచి ఫలితాలు పొందొచ్చు. బనానా టీలో పొటాషియం, మెగ్నీషియం అధికంగా ఉంటుంది. దీనివల్ల ఒత్తిడి తగ్గిపోతుంది. నిద్ర బాగా పడుతుంది. నాడీ వ్యవస్థ సడలిపోతుంది. ఈ టీ తాగడం వల్ల శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. నీరసంగా ఉన్నప్పుడు, బలం లేకుండా ఉన్నామనే ఆలోచన కలిగినప్పుడు ఈ టీ తాగడం వల్ల తక్షణ శక్తీ లభించడంతో పాటు.. మనసు ఉత్తేజంగా మారుతుంది. అలాగే ఉల్లాసంగా అనిపిస్తుంది. అలాగే బనానాలో పోషకాలు చాలా ఉంటాయి. ఇవి చాలా తొందరగా జీర్ణమైపోతాయి. దీని వల్ల శరీరానికి కావాల్సిన పోషకాలు వృథా కాకుండా సులభంగా శరీరానికి అందుతాయి. ఈ బనానా టీ తాగడం వల్ల హృదయానికి సంబంధించిన సమస్యలు అన్నీ దూరమైపోతాయి. గుండె జబ్బులు రాకుండా.. గుండెకు రక్తాన్ని సరఫరా చేసే నాళాలన్నీ ఆరోగ్యంగా శుభ్రంగా ఉంటాయి. దీంతో పాటు చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. కాంతివంతంగా మెరిసిపోతుంది. అందంగా కనిపించడంతో పాటు చర్మం మృదుగా ఉంటుంది. అలాగే ఈ టీ తాగడం వల్ల బరువు కూడా తగ్గే అవకాశం ఉంది. అందుకే ఈ బనానా టీని తాగేందుకు చాలామంది ఇష్టపడుతుంటారు.

ఎలా చేసుకోవాలి? ఈ బనానా టీని చేసుకోవడం కూడా చాలా సులభం. కేవలం పది నిమిషాల్లోనే ఇది సిద్దయిపోతాయి. ముందుగా ఒక మూడు కప్పుల నీటిని తీసుకోవాలి. దానిని మరిగించాలి. నీరు మరుగుతున్నప్పుడు అందులో అరటి పండును ముక్కలుగా చేసి పెట్టుకోవాలి. అలాగే అందులో ఒకటి దాల్చిన చెక్క, ఒకటి లవంగం కూడా వేసుకొని మరిగించుకోవాలి. ఆ తరువాత వగట్టుకొని తాగితే రుచి అద్భుతంగా ఉంటుంది. అలాగే ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తుంది.

# సినిమా న్యూస్




## సరికొత్త ఫ్యాషన్ దుస్తులతో దర్శనమిచ్చిన గ్లోబల్ స్టార్ ప్రియాంక!



ప్రస్తుత కాలంలో చాలామంది హీరోయిన్స్ తమ సినిమాలతోనే కాదు ఫ్యాషన్ దుస్తులతో కూడా అందరిని ఆశ్చర్యపరుస్తున్నారు. అటు నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ సరికొత్త ఫ్యాషన్ దుస్తులతో నిత్యం వార్తల్లో నిలుస్తున్నారు. అందులో భాగంగానే గ్లోబల్ స్టార్ గా పేరు సొంతం చేసుకున్న ప్రియాంక చోప్రా కూడా సరికొత్త ఫ్యాషన్ దుస్తులతో దర్శనమిచ్చింది. దివాళీ సెలబ్రేషన్స్ లో భాగంగా ఈమె ధరించిన దుస్తులు మరింత అట్రాక్ట్ గా నిలుస్తున్నాయి. అందాలను చున్నీతో కవర్ చేస్తూ.. సిల్వర్ వైట్ కాంబినేషన్ లో చంకీలతో అత్యద్భుతంగా డిజైన్ చేసిన ఫాంట్, కోర్టు ధరించి ఉదర భాగాన్ని హైలెట్ చేస్తూ ఫోటోలను షేర్ చేసింది. తాజాగా ప్రియాంక చోప్రా షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ మారుతున్నాయి. ఏది ఏమైనా ప్రియాంక చోప్రా ధరించిన ఈ సరికొత్త ఫ్యాషన్ దుస్తులు అందరి దృష్టిని ఆకట్టుకుంటున్నాయి. ప్రియాంక చోప్రా విషయానికి వస్తే.. ప్రస్తుతం తెలుగులో సినిమా చేస్తోంది ఈ ముద్దుగుమ్మ. దర్శకుడు ధీరుడు రాజమౌళి దర్శకత్వంలో.. సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా నటిస్తున్న ఎస్ఎస్ఎంబి 29 సినిమాలో హీరోయిన్గా అవకాశాన్ని దక్కించుకుంది. ఇప్పటికే తన పార్ట్ లో కొంత భాగం షూటింగ్ కూడా కంప్లీట్ చేసింది. 2027లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. యాక్షన్ అడ్వెంచర్ మూవీగా రాబోతున్న ఈ సినిమా కోసం అటు ప్రియాంక చోప్రా కూడా గట్టిగానే కష్టపడుతున్నట్లు సమాచారం. ప్రియాంక చోప్రా 1982 జూలై 18.. ఇండియన్ సినీనటి మాత్రమే కాదు మాజీ ప్రపంచ సుందరి కూడా.. ఇప్పుడు హాలీవుడ్ లో కూడా చిత్రాలు చేస్తూ గ్లోబల్ స్టార్ గా పేరు సొంతం చేసుకుంది. తన నటన జీవితాన్ని ప్రారంభించక ముందు మోడల్గా కెరియర్ మొదలుపెట్టిన ఈమె.. 2000 సంవత్సరంలో ప్రపంచ సుందరి కిరీటాన్ని అందుకొని ప్రసిద్ధి చెందింది.

## సెల్ఫీ ఫోజులతో పిచ్చెక్కిస్తున్న ఖుషీ కపూర్!




సోషల్ మీడియా వాడకం బాగా పెరిగిపోయిన తర్వాత హీరోయిన్లు, సెలబ్రిటీల వారసులు ఒకరి తర్వాత ఒకరు ఫోటోలు షేర్ చేస్తూ పాపులారిటీ అవుతున్నారు. అటు సినిమాల ద్వారా ఇటు పలు ప్రకటనల ద్వారా తమకంటూ ఒక గుర్తింపు తెచ్చుకోవాలి అంటే ఇప్పుడు సోషల్ మీడియా అతిపెద్ద వేదికగా అవతరించింది. అందుకే సమయం, సందర్భం లేకపోయినా తమ గ్లామర్ ను వలకబోస్తూ.. ఫోటోలు షేర్ చేస్తూ అందరినీ ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలోనే మరో స్టార్ కిడ్ కూడా తన అందాలతో అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. ఆమె ఎవరో కాదు అందాల తార దివంగత నటీమణి శ్రీదేవి చిన్న కూతురు ఖుషీ కపూర్. అప్పుడప్పుడు సోషల్ మీడియాలో దర్శనం ఇచ్చే ఈ చిన్నది తాజాగా సెల్ఫీ ఫోజులతో అభిమానులను ఆకట్టుకుంది. ముత్యాలతో డిజైన్ చేసిన లైట్ పింక్ నెట్టెడ్ శారీ ధరించిన ఈమె అందాలు చూపిస్తూ అభిమానులను ఆకట్టుకుంది. తాజాగా ఖుషీ కపూర్ షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. ఇకపోతే ఖుషీ కపూర్ షేర్ చేసిన ఈ ఫోటోలకు ఈమె సోదరీ ప్రముఖ స్టార్ హీరోయిన్ జాన్వీ కపూర్ లైక్ చేసింది. అలాగే అభిమానులు, ఫాలోవర్స్, స్టార్ సెలబ్రిటీలు కూడా లైక్ షేర్ చేస్తూ ఖుషీ కపూర్ పాపులారిటీకి దోహదపడుతున్నారు. ఖుషీ కపూర్ విషయానికి వస్తే.. 2000 సంవత్సరం నవంబర్ 5న మహారాష్ట్రలోని ముంబైలో శ్రీదేవి, బోనీ కపూర్ దంపతులకు రెండవ సంతానంగా జన్మించింది. ఈమె ముంబైలోనే ధీరుబాయ్ అంబానీ స్కూల్లో తన విద్యాభ్యాసం పూర్తి చేసింది. ఇక నటనలో శిక్షణ తీసుకోవడానికి లండన్ వెళ్లిన ఈమె.. అక్కడే ఫిలిం స్కూల్లో చేరి నటనలో శిక్షణ తీసుకుంది. ప్రసిద్ధ ఆర్చీస్ కామిక్స్ సిరీస్ ఆధారంగా 2023లో వచ్చిన ది ఆర్చీస్ సినిమాలో సుహానా ఖాన్, రోహిత్ చెత్రీ లతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకుంది. ఈ చిత్రానికి జోయా అక్తర్ దర్శకత్వం వహించారు. 2020లో వచ్చిన స్పీక్ అప్ అనే షార్ట్ ఫిలిం ద్వారా కెరియర్ మొదలుపెట్టిన ఈమె ఈ ఏడాది లవ్ యాపా, నదానియన్ వంటి చిత్రాలలో నటించింది. అక్క జాన్వీ కపూర్ లాగే ఇండస్ట్రీలో సక్సెస్ అవ్వాలని ప్రయత్నం చేస్తోంది ఖుషీ కపూర్. జాన్వీ కపూర్ విషయానికి వస్తే.. సినీ బ్యాక్ గ్రౌండ్ తోనే ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈమె అటు బాలీవుడ్ లోనే కాకుండా ఇటు సౌత్ తెలుగు ఇండస్ట్రీలో కూడా అవకాశాలు అందుకుంటూ బిజీగా మారిపోయింది. ప్రస్తుతం తెలుగులో పెద్ది సినిమాతో పాటు ది పారడైజ్ చిత్రాలలో కూడా నటిస్తోంది. అలాగే అల్లు అర్జున్, అట్లీ కాంబినేషన్ లో వస్తున్న సినిమాలో కూడా అవకాశం లభించినట్లు తెలుస్తోంది.

## చీరకట్టులో సుహానా అందాలు.. ఏముందిరా బయ్!



ఫాలోవర్స్ లో పాపులారిటీ దక్కించుకోవాలి అంటే నిత్యం చిట్టి పొట్టి బట్టలు వేసి అందాలను ఎరగా వేయడమే కాదు.. చీరకట్టులో కూడా అందాలు వలకబోస్తూ ఆకట్టుకోవచ్చని ఈ మధ్యకాలంలో పలువురు భామలు నిరూపిస్తున్నారు. సాంప్రదాయానికి కేరాఫ్ అడ్రస్ గా నిలిచిన ఈ చీరకట్టులో కూడా అందాలను చూపిస్తూ అభిమానులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు. అసలే చీరకు ఎంతోమంది ఫాన్స్ ఉన్నారు. అలాంటిది తమ అభిమాన హీరోయిన్స్ ఇలా చీరకట్టులో కనిపిస్తే ఫ్యాన్స్ తట్టుకోగలరా? అమాంతం లైక్, షేర్ చేసేయరు.. ఇప్పుడు సరిగ్గా అలాగే చేస్తున్నారు కూడా. ఈ క్రమంలోనే ఇలా చీరకట్టులో అభిమానులను ఆకట్టుకుంటూ మరింత పాపులారిటీ తెచ్చుకుంటున్న భామలలో సుహానా ఖాన్ కూడా ఒకరు. బాలీవుడ్ బాద్షాగా భారీ పాపులారిటీ సొంతం చేసుకున్న షారుక్ ఖాన్ కూతురిగా తనకంటూ ఒక గుర్తింపును అందుకుంది ఈ ముద్దుగుమ్మ. ప్రస్తుతం సోషల్ మీడియాలో యాక్టివ్ అవ్వడానికి ప్రయత్నం చేస్తున్న సుహానా ఖాన్. అందులో భాగంగానే పర్పుల్ కలర్ చీరలో తన అందాలను హైలెట్ చేస్తూ ఫోటోలకు ఫోజులు ఇచ్చింది. ఎప్పుడు మోడ్రన్ డ్రెస్సుల్లో కనిపించే సుహానా ఖాన్ ఇలా సడన్గా చీరలో కనిపించేసరికి అభిమానులు సైతం ఆమె అందాన్ని చూసి ఆశ్చర్యపోతున్నారు. పక్కా హీరోయిన్ మెటీరియల్ అంటూ ఆమెపై ప్రశంసలు కురిపిస్తున్నారు. సుహానా ఖాన్.. 2000 సంవత్సరంలో మే 22వ తేదీన ప్రముఖ నటుడు షారుక్ ఖాన్ , నిర్మాత గౌరీ ఖాన్ దంపతులకు జన్మించింది. ఈమె సోదరుడు ఆర్యన్ ఖాన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇటీవలే ది బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్ అనే వెబ్ సిరీస్ తో భారీ పాపులారిటీ సొంతం చేసుకున్నారు. అంతేకాదు అబ్రామ్ అనే తమ్ముడు కూడా ఉన్నారు. ఈమె తల్లిదండ్రులు ముస్లిం, హిందూ మతాలను అనుసరిస్తారు అన్న విషయం అందరికీ తెలిసిందే. ముంబైలోని ధీరూబాయ్ అంబానీ ఇంటర్నేషనల్ స్కూల్లో స్కూల్ విద్యను అభ్యసించిన ఈమె.. ఆర్డింగ్లీ కళాశాల నుండి ఉన్నత పాఠశాలలో పట్టభద్రురాలయ్యింది. న్యూయార్క్ లోనే న్యూయార్క్ విశ్వవిద్యాలయం డిష్ స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ లో చదివింది. తండ్రి స్టార్డం కారణంగా పుట్టుకతోనే మీడియా దృష్టిని ఆకర్షించిన ఈమె.. 2018లో ఓగ్ ఇండియా కవర్ పేజి పై దర్శనమిచ్చింది.

## మరో సీనియర్ హీరోయిన్ రీ ఎంట్రీ.. గమనించారా?



టాలీవుడ్ సీనియర్ హీరోయిన్లు.. ఒక్కొక్కరిగా ఇప్పుడు ఇండస్ట్రీలోకి రీ ఎంట్రీ ఇస్తున్న విషయం తెలిసిందే. ఇటీవల భామలు జెనీలియా, లయ, అనిత, అన్షు.. సెకెండ్ ఇన్నింగ్స్ ను స్టార్ట్ చేశారు. ఇప్పుడు మరో సీనియర్ బ్యూటీ కామ్నా జెఠ్మలానీ పదేళ్ల తర్వాత సందడి చేయనున్నారు. సీనియర్ హీరోయిన్లు రీ ఎంట్రీ ఇచ్చిన వారి లిస్ట్ లో చేరనున్నారు. యంగ్ హీరో కిరణ్ అబ్బవరం.. ఇప్పుడు కే- ర్యాంప్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. రీసెంట్ గా మేకర్స్ ట్రైలర్ రిలీజ్ చేయగా.. అందులో కామ్నా జెఠ్మలానీ కనిపిస్తారు. ట్రైలర్ లో సీనియర్ నటుడు నరేష్.. ఒకరి వెనుక పడుతున్నట్లు కనిపిస్తారు. ఆమెనే కామ్నా. దీంతో ఇప్పుడు ఆ విషయం హాట్ టాపిక్ గా మారింది. అయితే సినిమాలో కామ్నా ఏ క్యారెక్టర్ లో కనిపించనున్నారో.. ఎంతసేపు కనిపించనున్నారో క్లారిటీ లేదు. అక్టోబర్ 17వ తేదీన తెలుస్తోంది. అదే సమయంలో రెండేళ్ల క్రితం.. జీ5 ఓటీటీలో స్ట్రీమింగ్ అయిన వెబ్ సిరీస్ వ్యవస్థలో కామ్నా కనిపించారు. తన నటనతో ఆకట్టుకున్నారు. ఇప్పుడు సినిమాల విషయంలో మాత్రం కే- ర్యాంప్ తో రీ ఎంట్రీ ఇస్తున్నారు. కామ్నా జెఠ్మలానీ కెరీర్ విషయానికొస్తే, ప్రేమికులు మూవీతో హీరోయిన్ గా యాక్టింగ్ ను స్టార్ట్ చేసింది.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com